




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

బుధవారం 26 నవంబర్ 2025


# స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు పకడ్బంది ఏర్పాట్లు

## - స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. శ్రీజ

## -ఎన్నికల సన్నద్ధతపై నోడల్ అధికారులతో సమీక్షించిన అదనపు కలెక్టర్



**ఖమ్మం (సూర్య బ్యూరో):** జిల్లాలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు పకడ్బంది ఏర్పాట్లు చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు. కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, స్థానిక సంస్థల ఎన్నికల నోడల్ అధికారులతో మంగళవారం ఎన్నికల నిర్వహణపై సమీక్షించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు కేటాయించిన విధులు సమర్థవంతంగా నిర్వర్తించాలన్నారు. ప్రతి అధికారి ఎన్నికల నిబంధనల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఎఫ్ఎస్ టి టీములు, జోనల్ అధికారులు, రూట్ అధికారులకు ఎన్నికల విధుల నిర్వహణకు కావాల్సిన వాహనాల ఏర్పాట్లు చేయాలన్నారు. వాహనాల ఆవశ్యకత ను బట్టి ఏర్పాట్లు ఉండాలన్నారు. రవాణా, విద్యాశాఖ, పంచాయతీ శాఖలు వాహనాల ఏర్పాట్లపై సమన్వయం చేసుకోవాలన్నారు. ఎఫ్ఎస్ టి, ఎస్ఎస్ టి లకు సంబంధించి 15 బృందాల ఏర్పాటు చేయాలన్నారు. మండల

2లో

## విద్యార్థులకు నాణ్యమైన

# పోషకాహారం అందించాలి....

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

-విద్యార్థుల నైపుణ్యానికి కృషి తోడైతే అద్భుత విజయాలు సాధ్యం

-పదవతరగతి ప్రాక్టీస్ పరీక్షలు రాయడం వల్ల ఒత్తిడి దూరం అవుతుంది,-మధిరలోని సాంఘిక సంక్షేమ బాలుర గురుకులంలో విద్యార్దులతో కలిసి మధ్యాహ్న బోజనం చేసిన జిల్లా కలెక్టర్

2లో





# మోగిన పంచాయితీ ఎన్నికల నగారా....




2లో



# ద్విచక్ర వాహన చోరీలకు

# పాల్పడుతున్న యువకులు: ఇన్స్పెక్టర్ బాలకృష్ణ



**ఖమ్మం (సూర్య బ్యూరో):** ఖమ్మం నగరంలో ద్విచక్ర వాహనాల చోరీలకు పాల్పడుతున్న ముగ్గురు యువకులను అదుపులోకి తీసుకున్నట్లు ఖమ్మం టూ టౌన్ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ తెలిపారు. మంగళవారం నగరంలోని రాపర్తి నగర్ లో వాహనాలు తనిఖీ చేస్తున్న పోలీసులకు ముగ్గురు యువకులు ఒక మోటార్ సైకిల్ పై వస్తూ పోలీసుల చూసి పారిపోతుండగా వారిని అదుపులోకి తీసుకుని విచారించగా ఈ ముగ్గురు కలసి గత కొంతకాలంగా చెడు వ్యసనాలకు బానిసలై చదువు మానేసి స్నేహితుల వెంట తిరుగుతూ మోటార్ సైకిల్ దొంగతనాలు చేస్తున్నారని తెలిపారు.. గత రెండు నెలల్లో

2లో

## సామినేని హంతకుల అరెస్టు చేయాలని...

# సీపీఐ(ఎం) ధర్నా...ఉద్రిక్తత

- కలెక్టరేట్ ఎదుట పోలీసులు, కార్యకర్తల మధ్య తోపులాట

- సొమ్మసిల్లిన పలువురు...మూడుగంటల పాటు ఆందోళన

- న్యాయం చేయాలని పాతర్లపాడు మహిళల నినాదాలు

- కలెక్టర్ బయటకు రావాలంటూ అఖిలపక్షాల నేతల డిమాండ్



3లో

- రాష్ట్రవ్యాప్త ఉద్యమంగా మారకముందే నిందితుల అరెస్టు చేయాలి:,-సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ, సీపీఐ, బీఆర్ఎస్, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నేతల డిమాండ్

# విద్యార్థులకు నాణ్యమైన పోషకాహారం అందించాలి....

## - జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి





ఖమ్మం (సూర్య బ్యూరో):

ప్రభుత్వ విద్యా సంస్థలలో చదువుకునే విద్యార్థులకు నాణ్యమైన పోషకాహారం అందించాలని, మంచి ఆరోగ్యం ఉంటేనే పిల్లలు చదువు మీద శ్రద్ధ చూపెడతారని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.మంగళవారం మధిర నియోజకవర్గం లో జిల్లా కలెక్టర్ పర్యటించారు. మధిర మండలంలోని క్రిష్టాపురంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకులం ను కలెక్టర్ సందర్శించారు. పరిసరాలను తిరుగుతూ, పడకగదులు, బాత్ రూంలు, త్రాగునీరు, వంటగదులను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మధ్యాహ్న భోజనం చేశారు. భోజనం ఏలా ఉంటుంది, రుచిగా కూరలు పెడుతున్నారా, మెనూ ప్రకారం భోజనం, గుడ్డు, చికెన్ కర్రీ వడ్డిస్తున్నారా, పప్పు, సాంబారు నాణ్యంగా ఉంటున్నాయా అని కలెక్టర్ భోజనం చేస్తూ, విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. తర్వాత పదవ తరగతి గదిలో విద్యార్థులకు పరీక్షలకు సంసిద్ధంగా ఉండేందుకు పలు సూచనలు చేశారు.అనంతరం మునగాల కృష్ణాపురంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించి, ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం అమలును జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ విద్యార్థులకు పౌష్టిక, రుచికరమైన ఆహారం అందించాలని, నాణ్యతలో ఏలాంటి లోపం ఉండవద్దని అన్నారు. గురుకుల పాఠశాలలో అందించే ఆహారంతో మంచి ఆరోగ్యంతో విద్యార్థులు చదువు పై దృష్టి పెడతారని వివరించారు. మనకు లభించే అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థులలో ఉన్న నైపుణ్యానికి కృషి తోడైతే అద్భుత విజయాలు సాధ్యం అవుతాయని అన్నారు.10వ తరగతి మెయిన్ పరీక్షల కంటే ముందు వీలైనంత మేర అధిక సంఖ్యలో ప్రీ ఫైనల్ పరీక్షలు రాయాలని కలెక్టర్ తెలిపారు. పరీక్షలు అధికంగా రాయడం వల్ల తుది పరీక్షలను ఎటువంటి ఒత్తిడి లేకుండా సులభంగా రాయగలుగుతామని అన్నారు. మనం చదివిన దానికంటే రాసిన అంశాలు అధికంగా గుర్తుండిపోతాయని కలెక్టర్ తెలిపారు.విద్యార్థుల చదివే సామర్థ్యం పెంపు చేయడం కోసం చేపట్టిన ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధపెట్టి భోదన చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పీసీఇవో దీక్షా రైనా, మధిర తహసీల్దారు రాంబాబు, హెడ్ మాస్టర్ రాములు, సైదులు, టీచర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

మొదటిపేజీ తరువాయి



అభివృద్ధి అధికారులతో సమన్వయం చేసుకొని బృందాల ఏర్పాట్లు చేయాలన్నారు. ఎన్నికల సిబ్బంది భోజనాలు, టిఏ లపై ఖర్చుకు సంబంధించి కార్యాచరణ ప్రణాళిక చేయాలన్నారు. ఎంసిఎంసి కమిటీ ఏర్పాటు చేది, ఖర్చుపై పర్యవేక్షణ చేయాలన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి నోటిఫికేషన్ నాటి నుండి ఖచ్చితంగా అమలు చేయాలన్నారు.ఎన్నికల సామాగ్రి సేకరణ పూర్తిచేయాలన్నారు. పీవో, ఏపీవో ల ర్యా%శీ%డమైజేషన్ ప్రక్రియ నిబంధనల మేరకు చేపట్టా లన్నారు. శిక్షణా కార్యక్రమాలు పకడ్బందీగా పూర్తిచేయాలన్నారు. పోలింగ్ ప్రక్రియ పర్యవేక్షణకు కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, జిల్లా కేంద్రంలో ఎన్నికల కంట్రోల్ రూమ్ ఏర్పాటుచేయాలన్నారు. బ్యాలెట్ పేపర్ ముద్రణకు చర్యలు తీసుకోవాలని, అవి ఎట్టి పరిస్థితుల్లో బయటకు పోకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యం లో ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వేలన్స్ బృందాలు మరింత విస్తృతంగా విధులు నిర్వహించాలని అన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, డిఆర్డిఓ సన్యాసయ్య, డిపిఓ ఆశాలత, ఎంవిఐ వెంకటరమణ, సిపిఓ ఏ. శ్రీనివాస్, ఉపాధి కల్పన అధికారి శ్రీరామ్, డివైఎస్ఓ సునీల్ రెడ్డి, డిసిఓ గంగాధర్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మొగిన పంచాయితీ ఎన్నికల నగారా....

## -33 పంచాయతీలకు 32 పంచాయతీలకు ఎన్నికలు
## -నిలిచి పోయిన గౌరారం పంచాయితీ ఎన్నికలు

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....

పెనుబల్లి మండలంలో డిసెంబర్ 17 పంచాయతీ ఎన్నికలు జరగను న్నాయి. మండలంలోని గౌరారం పంచాయతీ ఎన్నికలు వేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. ఈ క్రమంలో మంగళవారం గ్రామపం చాయతీ ఎన్నికలకు ఎన్నికల నగారా మోగింది.

పెనుబల్లి మండలం పంచాయతీ సర్పంచ్ వార్డు మెంబర్లకు ఎన్నికలను మూడో విడతగా ఎన్నికల కమిషన్ ప్రకటించింది. అందులో భాగంగా డిసెంబరు 17న పోలింగ్ జరగనుంది. నామినేషన్ల ప్రక్రియ డిసెంబర్ 3 నుండి 5వ తేదీ వరకు కొనసాగుతుంది. ఎనిమిదో తారీకు ఉపసంహరణ ఉంటుందని అధికారులు తెలిపారు. పెనుబల్లి మండలంలో 33 పంచాయతీ లకు గాను ఒక పంచాయితీ మినహా 32 పంచాయతీలకు డిసెంబర్ 17ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు సర్వం సిద్ధం చేశారు. మండలంలో మొత్తం 32 పంచాయతీలకు గాను 290 వార్డులకు 290 పోలింగ్ స్టేషన్లకు కావలసిన ఏర్పాట్లను ఎన్నికల అధికారులు సిద్ధం చేశారు.

పోలీసు అధికారులు ఎన్నికలపై, ఎన్నికల నిబంధనలపై అవగాహన కల్పించారు. ఎన్నికలు శాంతంగా జరిగేం దుకు ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన ఏర్పాట్లకు ప్రణాళికలను సిద్ధం చేస్తున్నారు.

# 19 మందికి హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతి..

## -అభినందించిన పోలీస్ కమిషనర్ సునీల్ దత్



ఖమ్మం (సూర్య బ్యూరో):

పదోన్నతులు మరింత బాధ్యతను పెంచుతుందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. వివిధ పోలీస్ స్టేషన్లలో బాధ్యతలు నిర్వహిస్తూ హెడ్ కానిస్టేబుల్ గా ఉద్యోగన్నతి పొందిన 19 మంది కానిస్టేబుళ్లకు పదోన్నతి చిహ్నాన్ని అలంకరించి అభినందించారు.ఖమ్మం జిల్లాలో విధులు నిర్వర్తిస్తున్న 19 మంది పోలీసు కానిస్టేబుళ్లకు హెడ్ కానిస్టే బుళ్లుగా పదోన్నతి కలిపించారు. అందులో నలుగురు మహబూబాబాద్ జిల్లా,14 మంది భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు, ఒకరిని ఇతర విభాగానికి కేటాయిస్తు బదిలీ చేశారు.

# మాక్ పార్లమెంటు నిర్వహించిన త్రివేణి విద్యార్థులు







ఖమ్మం సూర్య ఎడ్యుకేషన్ న్యూస్

ప్రజాస్వామ్యంలో పార్లమెంట్ పరిపాలన దక్షతను, విద్యార్థులకు అవగాహన ఇప్పించుటకు కొరకు రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా త్రివేణి పాఠశాలలో మాక్ పార్లమెంటును నిర్వహించినట్లు డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ప్రాథమిక స్థాయి నుండి మాతృభాషతో పాటుగా జీవనోపాధికి అవసరమైన ఆంగ్ల భాషను అజెండాగా తీసుకొని.. ఎగువ సభ దిగువ సభలను విద్యార్థినీ విద్యార్థుల చేత నిర్వహించినట్లు తెలిపారు. విద్యార్థినీ విద్యార్థులు.. తాము తీసుకున్న పాత్రలలో తమ నైపుణ్యతను ప్రదర్శించి పరవశింప చేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి -త్రివేణి విద్యాసంస్థల అధిపతి వై వెంకటేశ్వరావు గారు, సి ఆర్ ఓ మురళీకృష్ణ గారు, ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ గారు, వైస్ ప్రిన్సిపల్ స్వప్న,ముస్తఫా క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ గారు, ట్రాన్స్పోర్ట్ ఇంచార్జ్ సందీప్ గారు, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, సోషల్ క్లబ్ మెంబర్స్, తదితరులు పాల్గొని.. హర్షద్వానాలతో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ద్విచక్ర వాహన చోరీలకు పాల్పడుతున్న యువకులు: ఇన్స్పెక్టర్ బాలకృష్ణ

మొదటిపేజీ తరువాయి

ఖమ్మం రెండవ పట్టణ మరియు ఖానాపూర్ హవేలీ పోలీస్ స్టేషన్ పరిధిలో మొత్తం ఐదు మోటర్ సైకిల్ దొంగతనాలు చేశారని తెలిపారు. ఈ ముగ్గురు యువకులు కూడా మైనర్లని పేర్కొన్నారు. వారి నుండి ఏడు లక్షల విలువచేసే ఐదు మోటర్ సైకిల్లు రికవరీ చేసి న్యాయస్థానం ఎదుట హాజరు పరిచినట్లు ఇన్స్పెక్టర్ వివరించారు.

# సామినేని హంతకుల అరెస్టు చేయాలని...సీపీఐ(ఎం) ధర్నా...ఉద్రిక్తత



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు, చింతకాని మండలం పాతర్లపాడు మాజీ సర్పంచ్ సామినేని రామారావు హత్యా నేరస్తులను వెంటనే అరెస్టు చేయాలని సీపీఐ(ఎం) ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం కలెక్టరేట్ వద్ద మంగళవారం చేపట్టిన ధర్నా ఉద్రిక్తతకు దారితీసింది. పోలీసులు, నిరసనకారుల మధ్య తోపులాట చోటుచేసుకుంది. ఈ క్రమంలో పలువురు సొమ్మసిల్లి పడిపోయారు. మూడుగంటలకు పైగా ఈ ధర్నా ఏకబికిన సాగింది. ఈ ధర్నాకు బీఆర్ఎస్, సీపీఐ, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీలు సైతం మద్దతు ప్రకటించాయి. హత్య జరిగి 26 రోజులవుతున్నా హంతకులను పట్టుకోవటంలో ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ జిల్లావ్యాప్తంగా వివిధ గ్రామాల నుంచి ప్రజలు, పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున ధర్నాకు తరలివచ్చారు. రామారావు స్వగ్రామం పాతర్లపాడు నుంచి గ్రామస్తులు భారీగా హాజరయ్యారు. హంతకులను వెంటనే అరెస్టు చేసి తమ గ్రామ మాజీ సర్పంచ్ రామారావు కుటుంబంతో పాటు తమ గ్రామస్తులకు న్యాయం చేయాలని మహిళలు డిమాండ్ చేశారు. ఉపముఖ్యమంత్రి మల్లు భటి విక్రమార్క, ఆయన సతీమణి నందినికి వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేశారు. ఆధునిక సాంకేతికత అందుబాటులో ఉన్న నేటి రోజుల్లోనూ పోలీసులు, ప్రభుత్వ వైఫల్యాన్ని ఎండగడుతూ పోలీసు కమిషనర్‌కు వ్యతిరేకంగా నినాదాలు ఇచ్చారు.



**-పోలీసుల భారీ మోహరింపుతో ఉద్రిక్తత**

కలెక్టరేట్ వద్ద ధర్నా విషయం తెలిసి పోలీసులను భారీగా మోహరించారు. నగరంలోని నాలుగు పోలీసుస్టేషన్లతో పాటు జిల్లా కేంద్రానికి సమీపంలోని రఘునాథపాలెం, తిరుమలాయపాలెం, ఖమ్మంరూరల్, చింతకాని, కొణిజర్ల, ముదిగొండ తదితర ప్రాంతాల నుంచి పోలీసులను భారీగా రప్పించారు. బారికేడ్లు అడ్డుగా పెట్టి



కలెక్టరేట్‌లోకి ఎవరూ లేకుండా బందోబస్తు చేపట్టారు. నాయకులు శాంతియుతంగా ధర్నా చేపట్టాలని ముందు నుంచే సూచించటంతో కార్యకర్తలు సమయమనం పాటించారు. కలెక్టర్‌కు తమ సమస్య వివరించాలని అఖిలపక్ష నేతలు కదిలిన సమయంలో పోలీసులు ఒక్కసారిగా హడావుడి మొదలుపెట్టారు. దాంతో నిరసనకారుల్లో ఆందోళన మొదల్కై అడ్డుగా ఉన్న బారికేడ్లు, పోలీసు వలయాన్ని ఛేదించుకుని కలెక్టరేట్ గేట్ల వరకూ వెళ్లారు. లోనికి వెళ్లకుండా పోలీసులు అడ్డుకున్నారు. నాయకులు కూడా సమయమనం పాటించాలని కోరటంతో గేటు ఎదుటే బైఠాయించి నినాదాలు చేయటం, కళాకారులతో గొంతు కలిపి రామారావుతో పాటు ఎర్రజెండా అమరుల త్యాగాలను స్మరిస్తూ గీతాలాపన చేశారు. ఉదయం 11.30 గంటలకు మొదలైన ధర్నా మధ్యాహ్నం 2.45 గంటల వరకూ సాగింది.

**అధికారపార్టీకి పోలీసుల గులాంగిరీ: సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ**

అధికారపార్టీకి పోలీసులు గులాంగిరీ చేస్తున్నారని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ ధ్వజమెత్తారు. సీపీఐ(ఎం) నాయకున్ని హత్యచేస్తే ఆ పార్టీ నాయకులు అడక్కపోతే ఎవరడుగుతారని పోలీసు కమిషనర్ సునీల్‌దత్‌ను ప్రశ్నించారు. ఇదీ ముమ్మాటికీ రాజకీయ హత్య అంటే భయపెట్టే రీతిలో ఖమ్మం సీపీ వ్యవహారం ఉందన్నారు. రామారావుది పూర్తిగా రాజకీయ హత్య, కాంగ్రెస్ పార్టీ చేసిన హత్య ఇదని పునరుద్ఘాటించారు. సీపీ కాంగ్రెస్ పార్టీ నాయకునిలా వ్యవహరిస్తున్నారన్నారు. కలెక్టర్, సీపీ



ఇలానే స్పందించకుండా...నిందితులను అరెస్టు చేయకుండా ఉంటే దీనిని రాష్ట్రవ్యాప్త ఉద్యమంగా మలుచుతామని హెచ్చరించారు. పోలీసులు ఇలా పక్షపాతంగా...నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చట్టం పట్ల గౌరవం ఎలా ఉంటుందని ప్రశ్నించారు. చట్టప్రకారం నిందితులను అరెస్టు చేయాలని కోరుతున్నాం...ప్రజలనుకుంటే శిక్షించలేరా? అని నిలదీశారు. రామారావు కుటుంబానికి న్యాయం జరిగే వరకూ సీపీని, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను వదిలిపెట్టేది లేదని హెచ్చరించారు.

**G హాస్యాస్పదంగా పోలీసు విచారణ: పోతినేని సుదర్శన్‌రావు**

పోలీసు విచారణ అత్యంత హాస్యాస్పదంగా సాగుతోందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు అన్నారు. హంతకులను పట్టుకునే దిశగా కాకుండా పక్కదారి పట్టించే రీతిలో విచారణ





సాగుతోందన్నారు. పోలీసులపై మల్లు భట్టివిక్రమార్క, ఆయన భార్య నందిని ఒత్తిడి పనిచేస్తోందన్నారు. మధిర నియోజకవర్గంలో జరుగుతున్న దురాఘతాలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టిసారించాలని కోరారు. ఖబడ్దార్ భట్టి...ఈ హత్యకు ఆయనే బాధ్యత వహించాలి.. .లేని పక్షంలో ఇది మరింత ఉధృతరూపం దాల్చుతుందని హెచ్చరిం చారు. హంతకుల పట్టుకునే వరకూ ఆందోళనలు సాగుతాయని పేర్కొన్నారు.

**G ఇదీ రాజకీయ హత్యే : సీపీఐ, బీఆర్ఎస్, న్యూడెమోక్రసీ నేతలు**

సామినేని రామారావుది ముమ్మాటికీ రాజకీయ హత్యేనని, హత్యకేసులో నిందితులను తేల్చటంలో పోలీసుల వైఫల్యం కనిపిస్తోందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బాగం హేమంతరావు అన్నారు. పోలీసులు ఈ కేసును సీరియస్‌గా తీసుకుని, హంతకులను శిక్షించకపోతే శాంతిభద్రతలకు విఘాతం కలిగే ప్రమాదం ఉందని హెచ్చరించారు. రామారావు హంతకులు ఇండ్లలో ఉంటే మనం ఆందోళనలు చేయాల్సి వస్తుందంటే ప్రభుత్వ యంత్రాంగం తీరు ఎంత నిర్లక్ష్యంగా ఉందో అర్థమవుతోందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, జడ్పీ మాజీ ఛైర్మన్ లింగాల కమలరాజ్ పేర్కొన్నారు. మధిర నియోజకవర్గంలో ప్రజాస్వామ్యం ఖూనీ అవుతోందన్నారు. నిమ్మకు నీరెత్తినట్లుగా ఉన్న భట్టి తీరును తప్పుబట్టారు. దర్యాప్తు సక్రమ పద్ధతిలో సాగట్లేదని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి కోలా లక్ష్మీనారాయణ ఆరోపించారు. కేసు విచారణలో పోలీసుశాఖ కట్టకథలు అల్లుతోందన్నారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు యర్రా శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ ధర్నాలో ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మాచర్ల భారతి, బండి రమేశ్, కళ్యాణం వెంకటేశ్వరరావు, వై.విక్రమ్, బుగ్గవీటి సరళ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు భూక్యా వీరభద్రం, మాదినేని రమేశ్, బంతు రాంబాబు, బండి పద్మ, మధిర, సత్తుపల్లి డివిజన్ కార్యదర్శులు మడుపల్లి గోపాలరావు, శీలం వెంకట్‌రెడ్డి, గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ ఖమర్, సీనియర్ నాయకులు పొన్నం వెంకటేశ్వర్లు, ఎం.సుబ్బారావు, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు మెరుగు రమణ, సామినేని రామారావు సతీమణి స్వరాజ్యం, కుమారుడు విజయ్, చింతకాని మండల కార్యదర్శి రాచబంటి రాము, నాయకులు జానకిరామయ్య తదితరులు పాల్గొన్నారు.

# మహిళలని కోటీశ్వరులు చేయడమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం...

**- ఎమ్మెల్యే మట్టా..,- ఇందిరా మహిళా శక్తి చీరలతో హాజరైన డ్వాక్రా మహిళలు, గ్రామ దీపికలు.**

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
స్థానిక ఏం ఆర్ గార్డెన్స్ లో మంగళ వారం స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి , రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి నియోజకవర్గానికి సంబంధించి 4,67,35,000 రూపాయల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాగమయి దయానంద్ మాట్లాడుతూ రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలన్న రాష్ట్ర ప్రభుత్వ సంకల్పానికి నిదర్శనంగా మరోసారి రాష్ట్రంలోని మూడు లక్షల 50 వేల స్వయం సహాయక మహిళా సంఘాలకు 304 కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలను ప్రభుత్వం అందించనున్నది అని ఇందుకుగాను మంగళవారం ఒకేరోజు రాష్ట్రవ్యాప్తంగావడ్డీ లేని రుణాలను మూడో విడత అందించేందుకు శ్రీకారం చుట్టింది అని ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెండుసార్లు వడ్డీ లేని రుణాలను ఇచ్చిన విషయం తెలిసిందే అని అన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే మహిళలను కోటీశ్వరులుగా చేస్తామని, వారి కాళ్ళ మీద వారిని నిలబడేలా తీర్చిదిద్ది కుటుంబాలను అభివృద్ధి చేసేందుకు, తద్వారా మహిళలు ఆర్థికంగా ఎదిగి స్వయం సమృద్ధి సాధించేందుకు చర్యలు తీసుకుంటామన్న ప్రజా ప్రభుత్వ హామీ మేరకు మహిళలకు అన్ని రంగాలలో అవకాశాలు కల్పిస్తున్నది అని ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు, ఉచిత కరెంటు, 500 రూపాయలకు గ్యాస్,ఇందిరమ్మ ఇల్లు, వడ్డీ లేని ఋణం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో పథకాలు అందుతున్నాయి అని తెలిపారు. మహిళా సంఘాల కు పాఠశాల విద్యార్థుల యూనిఫామ్స్ కుట్టే పనిని, అమ్మ ఆదర్శ పాఠశాల పనులను అప్పగించింది. బ్యాంకు లింకేజీ ద్వారా రుణాలను కల్పించడం, ఇటీవల కాలంలో పెట్రోల్ బంకుల నిర్వహణను కూడా మహిళలకు అప్పగించింది అని అంతేకాక ప్రతి జిల్లా కేంద్రంలో ఎంపిక చేసిన ప్రాంతాలలో మహిళా శక్తి క్యాంటీన్లను ఏర్పాటు





చేయడమే కాకుండా, వికలాంగులు, జెండర్ సమస్యల కోసం సామాజిక కార్యక్రమాల నిర్వహణను, గ్రామ సంఘాలకు, మండల సమాఖ్యలకు భవనాల నిర్మాణం వంటి అభివృద్ధి కార్యక్రమాలను ప్రభుత్వం కల్పిస్తున్నది అని తెలిపారు.. ఇందులో భాగంగానే ప్రతి సంవత్సరం మహిళలకు వడ్డీ లేని రుణాలను పెద్ద మొత్తంలో ఇస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఏ ఎమ్ సీ చైర్మన్ దోమ ఆనంద్, కల్లూరు ఏ ఎమ్ సీ చైర్మన్ భాగం నీరజ చౌదరి, మున్సిపల్ వైస్ మాజీ చైర్మన్ తోట సుజలా రాణి,సత్తుపల్లి నియోజకవర్గం 5 మండలాల ఏం ఆర్ ఓ లు, ఏం పి డి ఓ లు, ఎమ్ ఎస్ లు, ఏ పి ఎమ్ లు, గ్రామ దీపిక లు, 5 మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు,జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రయాణికుల సంఖ్యకు అనుగుణంగా బస్సుల సంఖ్య పెంచాం

**– ఖమ్మం ఆర్ టీ సి రీజినల్ మేనేజర్ ఏ సరిరాం.**

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

ఖమ్మం రీజియన్ లో ప్రయాణికుల సంఖ్యకు అనుగుణంగా బస్సుల సంఖ్యను పెంచినట్లు ఖమ్మం రీజినల్ మేనేజర్ ఏ సరిరాం తెలిపారు. వారు మంగళవారం సత్తుపల్లి డిపో ను పరిశీలించి ఆయన మాట్లాడుతూ పుణ్యక్షేత్రాలకు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశామని భక్తులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శబరిమలై వెళ్లే అయ్యప్ప స్వాముల సౌకర్యం ఖమ్మం రీజన పరిధిలో అన్ని డిపోల నుండి బస్సులు ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు. అయ్యప్పలు వారు సూచించిన రూట్ ప్రకారం బస్సు ఏర్పాటు చేయడం జరుగుతుంది అని అన్నారు. యాత్ర దానం దాతలు ముందుకు వచ్చినట్లయితే ప్రత్యేక బస్సులను ప్రత్యేక అవసరాలు ఉన్నవారికి ఏర్పాటు చేయడం జరుగుతుంది అని ఆయన తెలిపారు. యాత్ర దానం విజయవంతం చేయడానికి దాతలు ముందుకు రావాలని ప్రయాణికుల రద్దీను బట్టి ఆయారూట్లలో బస్సుల సంఖ్య పెంచినట్లు తెలిపారు. వివాహది శుభకార్యాలకు అద్దె ప్రాదిపదికన బస్సులను ఇచ్చేందుకు సిద్ధంగా



ఉన్నామని అన్నారు.అనంతరం సత్తుపల్లి బస్టాండ్ ను పరిశీలించి గ్యారేజీ సిబ్బందితో సమావేశమయ్యారు. డిపో అభివృద్ధికి తీసుకోవలసిన చర్యలను డిపో మేనేజర్ ఊటుకూరి సునీత కు వివరించారు. ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అనేక చర్యలు చేపడుతున్నట్లు ఆయన ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో సత్తుపల్లి డిపో మేనేజర్ ఊటుకూరి సునీత, అసిస్టెంట్ మేనేజర్ పి విజయ శ్రీ, అసిస్టెంట్ మెకానికల్ ఇంజనీర్ సాహితి, ఆర్టీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో నల్ల బ్యాడ్జి లతో నిరసన

**– కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని హెచ్.ఓ.డి లకు వినతి పత్రం .**

**– పాల్గొన్న సింగరేణి ఐక్య కార్మిక సంఘాల నాయకులు , ఉద్యోగులు.**

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

స్థానిక సత్తుపల్లి సింగరేణి సంస్థ జే.వి.ఆర్ ఓసి , కిష్టారం ఓసి , జే.వి.ఆర్ సి.హెచ్.పి లలో ఐ.ఎన్.టి.యు.సి ఫిట్ సెక్రటరీలు రామారావు , బాలాజీ , నాగేశ్వరరావు ల ఆధ్వర్యంలో గని మేనేజర్లకు కేంద్ర ప్రభుత్వం వ్యతిరేక ధోరణిపై నిరసన వ్యక్తం చేస్తూ సింగరేణి ఐక్య కార్మిక సంఘాల నాయకులు వినతి పత్రాన్ని అందజేసినారు. కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ , కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని కార్మిక సంఘాల నాయకులు , ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు లేబర్ కోడ్ ల వల్ల కార్మికులు అనేక ప్రయోజనాలను కోల్పోతారని తెలియజేశారు. ప్రైవేట్ పెట్టుబడి దారులు , విదేశీ పెట్టుబడిదారులకు , పారిశ్రామికవేత్తలకు అనుకూలంగా ఉండే నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయకపోతే భవిష్యత్తులో కార్మికులు కార్మిక సంఘాల ఉనికి కోల్పోయే ప్రమాదం ఉందని అదేవిధంగా కార్మికులు అనేక పోరాటాల వల్ల సాధించుకున్న హక్కులను కేంద్ర ప్రభుత్వం కలరాస్తుందని తెలియజేశారు. కార్మికుడు పనిగంటలు పెంపు , ఉద్యోగ భద్రత , సమ్మె చేసే హక్కును కోల్పోవడం







లాంటి అనేక ప్రయోజనాలను కోల్పోతారని తెలియజేశారు. సింగరేణి వ్యాప్తంగా రేపు సాయంత్రం జరగబోయే అన్ని ఏరియాలలో జిఎం కార్యాల యాల వద్ద జరిగే కార్యక్ర మాన్ని మన సత్తుపల్లి లో కూడా పెద్ద ఎత్తున సింగరేణి కార్మిక వర్గం పాల్గొనాలని , సింగరేణి ఐక్య కార్మిక సంఘాల కార్యచరణకు ప్రతి కార్మికుడు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఐఎన్టీయూసీ బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతి కుమార్ , ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ సముద్రాల సుధాకర్ , ఫిట్ సెక్రటరీ నరసింహారావు , సిఐటియు నాయకులు సంపత్ , కార్తీక్ , టీబీజీకేఎస్ నాయకులు చంద్రశేఖర్ , ఐఎన్టియుసి అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలు కోటి , సురేష్ , ఐ.వి రెడ్డి వివిధ కమిటీ నాయకులు చంద్రమౌళి , రిషీశ్వరరావు , దొడ్డేపల్లి రమేష్ , పొట్టి కిరణ్ , రషీద్ , రాము , అస్గర్ ఖాన్ , సీతారామరాజు , కిషన్ రావు , నరేందర్ , అశోక్ , రమేష్ , నజీర్ , బాజీ , అఫ్రోజ్ , శ్రీనివాసరావు , గోపి , ఇతర ముఖ్య నాయకులు , కార్యకర్తలు , ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఆడ మగ విత్తనాలు వేసి మోసపోకండి... ఖాసిం

**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**

ఆడముగా మొక్కజొన్న వేసే రైతులు కంపెనీ వారితో అగ్రిమెంటు లేకుండా సాగు చేసి మోసపోవద్దని రైతు సంఘం జిల్లా నాయకులు సిపిఐ న్యూడెమోక్రసీ నాయకులు ఎస్కే.ఖాసిం విజ్ఞప్తి చేశారు. మండలంలోని పలు గ్రామాల్లో సాగు చేస్తున్న రైతులతో ఆయన మాట్లాడారు. ఆడ మగ విత్తనాలు సాగు చేయాలని చెబుతూ ఎటువంటి బిల్లులు లేకుండా విత్తనాలను విక్రయిస్తున్నారని వారిని అరికట్టాల్సిన బాధ్యత ప్రభుత్వ అధికారులకు ఉందని ఆయన అన్నారు. నామమాత్రంగా ప్రకటనలు చేస్తూ నియంత్రణ చేయకపోవడం వల్ల రైతులు ఏజెంట్ల మాయమాటల్లో పడి ఇబ్బందులు పడుతున్నారని సాగుచేసిన ఆడ మగ మొక్కజొన్న కొనుగోలు చేసి సంవత్సరాలు గడుస్తున్నా ఇంతవరకు ఆ యొక్క సెల్పులు కావటం లేదని దీనిపై మండల వ్యవసాయ అధికారి కట్టడి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మండలంలోని లాలపురం సిద్ధిక్ నగర్ లక్ష్మీపురం సాలబంధిర రామ నర్సానగర్ గుబ్బగుర్తి గ్రామాల చుట్టుపక్కల ప్రాంతంలోనే ఎక్కువ సాగు చేస్తున్న రైతులు వద్దకు ఆయన వెళ్లి కరపత్రాలు ద్వారా ప్రచారం నిర్వహించారు. అకాల వర్షం వల్ల, మొందా తుఫాన్ వల్ల అనేక పంటలో



నష్టపోయారని మిర్చి తోటలో ఏరుకుల్లుడు వైరస్ అన్ని రోగాలు ఆవరించి లక్షలాది రూపాయలు నష్టపోయిన ప్రభుత్వం నష్టపార్యలను చెల్లించకపోవడం పట్ల ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే రైతుల సమస్యలు గిట్టుబాటు ధరలు పై చర్య తీసుకోవాలని సీసీ ద్వారా కొనుగోలు చేస్తున్న పత్తి డ్వాక్రా సంఘాల ద్వారా కొనుగోలు చేస్తున్న సన్న ఒడ్లు యొక్క తేమశాతాన్ని సడలించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు కరపత్ర ప్రచారం కార్యక్రమంలో శ్రీనివాసరావు చెల్ల వెంకటేశ్వర్లు బ్రహ్మయ్య మోహన్రావు ఉపేందర్ చందర్రావు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నియమాలను ప్రతి ఒక్కరు పాటించాలి

**– ఎస్ ఐ కే వెంకటేష్**

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.....**



అత్యాసే సైబర్ కేటుగాళ్లకు ఆయుధమని అత్యాశ మనిషిని అదఃపథలానికి నెట్టివేస్తుందాని విఎం బంజర్ ఎస్ఐ కే. వెంకటేష్ అన్నారు. ఎన్నికల కోడ్ అమలు అవుతున్న తరుణంలో పెనుబల్లి మండలం యడ్లబంజర్ గ్రామంలో ఎన్నికల సమయంలో పాటించవలసిన విధానాలను అలాగే గంజాయి నిర్మూలన, సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై వెంకటేష్ మాట్లాడుతూ... ఎన్నికల నిబంధనల ప్రకారం ప్రజలందరూ అవగాహన కలిగి ఎన్నికల నిబంధనలను ప్రతి ఒక్కరు పాటించాలని సూచించారు. ఇటువంటి అవాంఛనీయ సంఘటనలు పాల్పడకుండా ఉండాలని ఎన్నికల నిబంధనలను అతిక్రమిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదేవిధంగా గంజాయి, సైబర్ నేరాలకు యువత జీవితాలు బలైపోతున్నాయని వాటిని నిర్మూలించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. రెట్టింపు డబ్బులు వస్తాయన్న అత్యాశకు పోయి చదువుకున్న యువత సైబర్ నేరగాళ్ల వలలో పడుతున్నారని అన్నారు. గంజాయి, జూదం వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన వారి సమాచారాన్ని పోలీసులకు చేరవేసి సమాజ శ్రేయస్సులో తమ వంతు బాధ్యతను వహించాలని గ్రామస్తులను కోరారు. ఎన్నికల కోడ్ ఉన్నంతవరకు ప్రజలు జాగ్రత్తగా పోలీసు వారి సూచనలను పాటిస్తూ మెలిగి ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ సత్యనారాయణ, హెడ్ కానిస్టేబుల్ పెంటయ్య, రాజమల్లు, భాష, సురేష్, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం శాఖ 7వ జనరల్ బాడీ సమావేశాన్ని జయప్రదం చేయండి... నరసింహారావు

**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**



దేశంలోనే అతిపెద్ద ప్రభుత్వ రంగ సంస్థలో ఒకటైన భారతీయ జీవిత బీమా సంస్థ ఖమ్మం శాఖ ఆధ్వర్యంలో ఈనెల 30న 7వ జనరల్ బాడీ సమావేశాన్ని నిర్వహిస్తున్నరని సకాలంలో ఏజెంట్లు ప్రమోటర్స్ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని గోల్డ్ మెడలిస్ట్ గిన్నిస్ బుక్ ఆఫ్ ది రికార్డ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా మాజీ కన్వీనర్ తేజవత్ నరసింహారావు పిలుపునిచ్చారు. ఈ మేరకు జిల్లాలో మంగళవారం నిర్వహించిన సన్నాహక సమావేశం లో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ జీవిత బీమా సంస్థ 1 తేది సెప్టెంబర్ 1956 న ఆవిర్భవించి అంచలంచెలుగా ఈ ఎదుగుతూ ప్రభుత్వ రంగ సంస్థల్లో ఒకటిగా ఉందని పాలసీదారులకు మెరుగైన సేవలు అందిస్తూ సుమారు 43 లక్షల కోట్ల జీవిత బీమా నిధిని కలిగి ఉన్న ఏకైక బీమా రంగ సంస్థ ఎల్ఐసి మాత్రమేనని తెలిపారు. జీవిత బీమా సంస్థలో సుమారు 18 లక్షల మంది ఏజెంట్లు వృత్తి జీవనోపాధిగా ఎంచుకొని పని చేస్తూ సంస్థ అభివృద్ధికి ఎంతో దోహదపడ్డరని తెలిపారు. కొంతమంది ఏజెంట్లు సంస్థకు దోహదపడకుండా వ్యాపార సేకరణలో నైపుణ్యతను పెంపొందించుకోవలసినది పోయి మా సమస్యల పట్ల నిమ్మకు నీరెత్తినట్లు ఏ జిల్లా ఉండటం నిరంతరం చూస్తున్నామని ఇప్పటికైనా సంస్థ ఆలోచించి సమస్యలపై దృష్టి సారించాలని ఆయన వివరించారు.ఈనెల 30న ఖమ్మంలోని కొత్త మున్సిపాలిటీ సమీపంలో గల డిపిఆర్సి బిల్డింగు లో నిర్వహించే 7వ జనరల్ బాడీ సమావేశానికి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా ఆయన పిలుపునిచ్చారు.

# సరిహద్దు చెక్పోస్టులను పరిశీలించిన ఏసిపి

**వేంసూరు సూర్య మేజర్ న్యూస్**



కల్లూరు ఏసిపి వసుంధర యాదవ్ మంగళవారం వేంసూర్ పోలీస్ స్టేషను సందర్శించారు. పోలీస్ స్టేషన్లో రికార్డులను సీజ్ చేసిన వాహనాల యొక్క రికార్డులను పరిశీలించిన అనంతరం కేజీ మల్యాల వద్ద ఆంధ్ర తెలంగాణ సరిహద్దు చెక్పోస్ట్ ను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు ఆమె వెంట సీఐ, ఎస్ఐ ఉన్నారు.

# యడ్ల బంజర్‌లో ఇందిరమ్మ చీరలు పంపిణీ

## – పంపిణీ చేసిన సోమరాజు సీతారామారావు.



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

పెనుబల్లి మండలం యడ్ల బంజరు గ్రామంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు సీతారామారావు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని సోమరాజు సీతారామారావు ప్రారంభించి మహిళలకు స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా మహిళలు కాంగ్రెస్ ప్రభుత్వం లో సీఎం రేవంత్ రెడ్డికి, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద లకు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డ్వాక్రా మహిళలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య స్కూల్, మామిళ్ళగూడెం బ్రాంచ్

**ఖమ్మం సూర్య ఎడ్యుకేషన్ న్యూస్**





శ్రీ చైతన్య స్కూల్ మామిళ్ళ గూడెం బ్రాంచ్‌లో సోషల్ వీక్‌లో భాగంగా రెండో రోజు లి"స్పేస్ అడ్వెంచర్ డే"లిను ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు స్పేస్ సూట్స్, గ్రహాలు, ఎలియన్స్, రాకెట్స్, ఆస్ట్రోనాట్స్ వేషధారణలో ఆకట్టుకున్నారు. ఉపాధ్యా యులు విద్యార్థులకు గ్రహాలు, గెలాక్సీలు, రాకెట్ ప్రయాణాలు, చంద్రయాన్ మిషన్ వంటి ఆసక్తికరమైన విషయాలను వివరిం చారు. అలాగే విద్యార్థులు రూపొందించిన చిన్న చిన్న మోడల్స్‌తో చేసిన ప్రెజెంటేషన్స్ అందరి ప్రశంసలు అందుకున్నాయి. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో సైన్స్, స్పేస్, అంతరిక్ష పరిశోధనలపై ఆసక్తిపెరు గుతుందని ఉపాధ్యాయులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం,ప్రిన్సిపల్ ,సోషల్ అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు

# మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం పటిష్ట చర్యలు

**–మధిర నియోజకవర్గ మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**మధిర ఆర్సీ /సూర్య మేజర్ న్యూస్:**



మహిళల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత కల్పిస్తూ, వారిని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. మంగళవారం మధిర పట్టణం దెందుకూరి రోడ్ లోని శ్రీరస్తు ఫంక్షన్ హాల్ ల్లో మధిర నియోజకవర్గ పరిధిలో మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీలేని రుణాల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని నియోజకవర్గ వ్యాప్తంగా 4782 మహిళా సంఘాలకు 4 కోట్ల 99 లక్షల రూపాయల వడ్డీ లేని రుణాల సొమ్ము పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ మహిళలు ప్రాధాన్యతగా ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నదని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం ఇందిరాగాంధీ జయంతి నాడు ప్రారంభించి 4 రోజులలో దాదాపు 4 లక్షల చీరల పంపిణీ పూర్తి చేశామని అన్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లాలో ఇప్పటి వరకు 60 కోట్ల రూపాయలను మహిళా సంఘాలకు వడ్డి లేని రుణం పథకం క్రింద పంపిణీ చేశామని అన్నారు. నేడు జిల్లా వ్యాప్తంగా 19 వేల 670 ఎస్.హెచ్.జి. లకు 19 కోట్ల 27 లక్షల రూపాయల వడ్డీ లేని రుణాలు పంపిణికి ఏర్పాటు చేశామని తెలిపారు. ఇందిరా మహిళా డెయిరీ ప్రత్యేకంగా ఏర్పాటు చేసి ఇప్పటి వరకు 250 పాడి పశువులు పంపిణీ చేశామని అన్నారు. రెండవ విడత త్వరలోనే ప్రారంభిస్తామని అన్నారు. బోనకల్ మండలంలో కోటి 75 లక్షలతో 9 ఎకరాల విస్తీర్ణంలో పాల ప్రాసెసింగ్ పరిశ్రమ ఏర్పాటు చేసుకుంటున్నామని అన్నారు. 2 కోట్ల వ్యయంతో 2 మెగా వాట్ల సామర్థ్యంతో సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు చర్యలు చేపట్టామనిఅన్నారు. మహిళల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత కల్పించి ఉచితంగా బస్సు ప్రయాణం, 500 రూపాయల గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ ల ఉచిత విద్యుత్తు, రేషన్ కార్డు ద్వారా సన్న బియ్యం సరఫరా, ఇందిరమ్మ ఇండ్ల వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు పటిష్ట చర్యలు ప్రభుత్వం తీసుకున్నట్లు, రాష్ట్రానికి ఆదర్శంగా మధిర నియోజకవర్గ మహిళలు ఎదగాలని కలెక్టర్ సూచించారు. అనంతరం మధిర నియోజకవర్గంలోని మహిళలకు ఇందిరమ్మ మహిళా శక్తి చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీసీఇవో దీక్షారైనా, డిఆర్డిఓ సన్యాసయ్య, ఖమ్మం ఆర్డీవో నరసింహారావు, మధిర మండల తహసీల్దారు రాంబాబు, మధిర మార్కెట్ కమిటి చైర్మన్ బండారు నరసింహారావు, ఆత్మా కమిటి చైర్మెన్ కర్నాటి కోటేశ్వరరావు, ఐలూరి వెంకటేశ్వర రెడ్డి, సుధాకర్, చావా రామకృష్ణ రావు, సూరం కిషోర్, రామకోటేశ్వరరావు, మండల సమాఖ్య సభ్యులు, మహిళలు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పేదవాడికి ఇల్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదే....

## – సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**



ఇల్లు లేని నిరుపేదకు ఇల్లు నిర్మించి ఇచ్చిన ఘనత ఒక కాంగ్రెస్ పార్టీదే నని సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. పెనుబల్లి మండలం సీతారాంపురం గ్రామం లో అక్కసాని వంశీ, లత ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాకమయి, రాష్ట్ర కాంగ్రెస్ నేత డాక్టర్ దయానంద్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు ఎమ్మెల్యే దంపతులు శుభాకాంక్షలు తెలియజేసారు. పేద ప్రజలకు ఇందిరమ్మ ఇల్లు అందించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్య మంత్రి బట్టి విక్రమార్కకి, రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి తుమ్మల నాగేశ్వరావు లకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు, సత్తుపల్లి చైర్మన్ దోమ ఆనంద్, కేసర శ్రీనివాస్ రెడ్డి, సత్తుపల్లి నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పసుమర్తి విశ్వనాధ్, మాధవ రెడ్డి, కర్రీ వెంకటేశ్వరరావు, కర్రీ కమలాకర్, బొర్రా కోటేశ్వరరావు, కావిట్టి శ్రీను, కావిటి సత్యనారా యణ, దొంతు మాధవరావు, పెనుబల్లి మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, సీతారాంపురం ఇందిరమ్మ కమిటీ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

# సాగర్ రెండవ జోన్ సాగునీటి ప్రణాళిక ప్రకటించాలి

## – సీపీఐ(ఎం) ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



సాగర్ రెండవ జోన్ లో అధికారులు సాగునీటి ప్రణాళిక ప్రకటించాలనీ సీపీఐ(ఎం) ఖమ్మం జిల్లా కార్యదర్శి కామ్రేడ్ నున్నా నాగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. నాగార్జున సాగర్ రెండో జోన్ పరిధిలోని ఖమ్మంజిల్లా ఆయకట్టు నీటి ప్రణాళిక ప్రకటించకపోవడంతో రైతుల్లో అయోమయం నెలకొందన్నారు. ఇప్పటికే వానాకాలం పంట కోతలు పూర్తికావొస్తున్నాయన్నీ ,,,యాసంగిపంట సాగు కు గాను అధికారులు నీటివిడుదలపై స్ప ష్టత ఇస్తే అందుకు అనుగుణంగా రైతులు నార్లు పోసుకుంటారని తెలిపారు. ఖమ్మం జిల్లాలో సాగర్ రెండోజోన్ ఆయకట్టులో సుమారు 2.55 లక్షల ఎకరాల్లో యాసంగి సాగుచేస్తుంటారు. ఈ సాగుకు 32టీఎంసీల నీరు అవసరం ఉంటుందన్నారు. ఖమ్మం జిల్లా రైతుల దీర్ఘకాల అభివృద్ధికి అత్యంత కీలకమైన సాగర్ రెండవ జోన్ సాగునీటి ప్రణాళికను ప్రభుత్వం ఇక ఆలస్యం చేయకుండా వెంటనే ప్రకటిం చాల్సిన అవసరం ఉందన్నారు. సాగునీటి కి సరైన ప్రణాళిక లేకపోతే పంటలు నష్టపోతు న్నాయనీ, వేలాది ఎకరాలు పాడుబడు తున్నాయనీ తెలిపారు. ప్రణాళిక అమలు అయితే ఖమ్మం, భద్రాద్రి జిల్లాల్లో వ్యవసా యానికి కొత్త ఊపిరి వస్తుందని అన్నారు. జిల్లాలోని ప్రజాప్రతినిధులు రైతుల యొక్క సమస్యను దృష్టిలో పెట్టుకుని వెంటనే నిర్ణయం తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అవసరమైతే పార్టీ ప్రజా ఉద్యమాలు చేపట్టడానికి సిద్ధంగా ఉన్నదని హెచ్చరించారు.

# మహిళా సంక్షేమానికి అధిక ప్రాధాన్యత...

-నగర మేయర్ పునుకొల్లు నీరజ
-వడ్డీ లేని రుణాలు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న నగర మేయర్





**ఖమ్మం (సూర్య బ్యూరో):**
రాష్ట్రంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం మహిళా సంక్షేమానికి అధిక ప్రాధాన్యత కల్పించిందని నగర మేయర్ పునుకొల్లు నీరజ తెలిపారు.రఘునాథపాలెం రైతు వేదికలో మంగళవారం నిర్వహించిన ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ పాల్గొన్నారు. ఖమ్మం నియోజక వర్గం సంబంధించి 996 మహిళా సంఘాలకు 99 లక్షల 95 వేల రూపాయల వడ్డీ లేని రుణాల సొమ్ము పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా నగర మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మహిళల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత కల్పించిందని, మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం, 500 రూపాయల గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ ల ఉచిత విద్యుత్తు, రేషన్ కార్డు ద్వారా సన్న బియ్యం సరఫరా, ఇందిరమ్మ ఇండ్ల వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు.సన్న బియ్యం ప్రభుత్వం అందించడం ద్వారా ప్రతి పేద కుటుంబానికి నెలకు రెండు వేల రూపాయల వరకు ఆదా అవుతుందని, ఉచిత బస్సు ప్రయాణం వల్ల మహిళలు పలు చోట్లకు వెళ్లి పని చేసుకునే సౌలభ్యం లభించిందని అన్నారు. మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు మంజూరు చేస్తుందని అన్నారు. వడ్డీ లేని రుణాలను మహిళలు తమ వ్యాపార అభివృద్ధికి వినియోగించుకోవాలని అన్నారు. మహిళలు ఐకమత్యంతో చిన్న చిన్న వ్యాపారాలు ప్రారంభించి గొప్ప స్థాయికి చేరుకోవాలని మేయర్ ఆకాంక్షించారు. రఘునాథ పాలెం మండలంలో రైతులకు సాగునీరు అందించేందుకు కార్యాచరణ మంత్రివర్యులు అమలు చేస్తున్నారని, ఇక్కడే సమీకృత రెసిడెన్షియల్ పాఠశాల, స్వామి నారాయణ విద్యాసంస్థలు, మెడికల్ కళాశాల సైతం ఏర్పాటు అవుతున్నాయని అన్నారు. పిల్లలను మంచిగా చదివించి, ఉన్నతులను చేయాలన్నారు.కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ మాట్లాడుతూ, ఖమ్మం నియోజక వర్గానికి సంబంధించి 1395 మహిళా స్వయం సహాయక సంఘాలకు గాను, 996 సంఘాలకు 99.95 లక్షల వడ్డీ లేని రుణాలు అందిస్తున్నట్లు తెలిపారు. వచ్చిన డబ్బును స్వయం సహాయక సంఘ సభ్యులు ఒక గ్రూప్ గా కూర్చొని, ఆలోచన చేసి, సద్వినియోగం అయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. మనకు ఇచ్చిన దానిని పదింతలు చేసేలా కార్యాచరణ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ వై. హన్మంత రావు, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ముజాహిద్, శిక్షణ డిప్యూటీ కలెక్టర్ యం. అపూర్వ, కార్పొరేటర్లు లక్ష్మి, నీరజ, వైష్ణవి, రఘునాథపాలెం మండల తహసీల్దార్ శ్వేత, ఎంపిడివో అశోక్ కుమార్, ఏపిఎం జ్యోతి, మండల సమాఖ్య బాధ్యులు శ్రీలక్ష్మి, ఉపేంద్రమ్మ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ఏర్పాట్లు శర వేగంగా పూర్తి చేయాలి

-ఎన్నికల విధులకు అధికారులు,సిబ్బంది సిద్ధంగా ఉండాలి
-జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్.పి.శ్రీజ



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**
ఎన్నికల ఏర్పాట్లు ను జిల్లా లో శర వేగంగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్.పి.శ్రీజ ఆదేశించారు.మండల పరిషత్ కార్యాలయంలో ఎన్నికల కు సంబంధించిన ముందస్తు ఏర్పాట్లు పై అధికారుల తో మంగళవారం ప్రత్యేక సమావేశం ను నిర్వహించారు.పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాట్లు, సౌకర్యాలు తదితర అంశాల పై సమీక్షించారు. పలు సూచనలు,సలహాలు అందించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...స్థానిక సంస్థల ఎన్నికలకు ఏర్పాట్లు ను పూర్తి చేయాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల వద్ద కనీస సౌకర్యాలు కల్పించాలని సూచించారు.ఓటర్ల కు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్లలో నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. పోలింగ్ కేంద్రాలకు పంపించే వాహనాలను సిద్ధం చేసుకోవాలని పేర్కొన్నారు.అధికారులు సిబ్బంది ఎన్నికలకు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో యం.యర్రయ్య,మండల పంచాయతీ అధికారి సిహెచ్ శివ,మండల విద్యాశాఖ అధికారి బి చలపతిరావు తదితరులు పాల్గొన్నారు.

# మండల కేంద్రాలకు చేరిన బ్యాలెట్ బాక్సు

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ముందస్తు గా బ్యాలెట్ బాక్స్ లు సిద్ధం చేశారు.జిల్లా కేంద్రం నుంచి మండలం లోని కొత్తకొత్తూరు కేంద్రం కు మంగళవారం చేరాయి. మండలం లోని 32 గ్రామ పంచాయతీలకు సంబంధించిన 300 వార్డులకు గాను 360 బాక్స్ లను జిల్లా కేంద్రం నుంచి కొత్తకొత్తూరు లోని డ్రిస్టిబ్యూషన్ మరియు రిస్పెషన్ కేంద్రంలో భద్రపరిచారు.వీటిని నేలకొండపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి యం.యర్రయ్య, మండల పంచాయతీ అధికారి సి.హెచ్.శివ నేతృత్వంలో బ్యాలెట్ బాక్స్ లను పరిశీలించారు.ఎన్నికల కు సంబంధించిన బాక్సు ఈ కేంద్రం నుంచి తీసుకెళ్లి తిరిగి కౌంటింగ్ పూర్తి కాగానే ఇదే కేంద్రం లో సంబంధిత రిటర్నింగ్. అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు అప్పచెప్పాల్సి ఉంది.అందుకు తగిన ఏర్పాట్లు ను పరిశీలించారు.

# లేబర్ కోడ్ లను అమలను ఉపసంహరించుకోవాలని నిరసనగా ప్రదర్శన

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**



కేంద్ర ప్రభుత్వం 2021 డిసెంబర్ 9న రైతాంగానికి రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని వ్యవసాయ ఉత్పత్తులను ప్రోస్సింగ్ చేసి విలువ జోడింపు ద్వారా వచ్చిన మిగులను రైతులు పంచాలని, రైతు పండించిన పంటలో కనీసం మద్దతు ధర చట్టం సి2౦50 కొనుగోలు గ్యారెంటీ చేస్తూ చేయాలని కార్మిక చట్టాలను కాలరాస్తు నాలుగు లేబర్ కోడ్ లను అమలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ సంయుక్త కిషన్ మోర్చ (ఎస్ కె ఎం ) పిలుపుమేరకు సత్తుపల్లిలో నిరసన ర్యాలీ నీలం రామచంద్రన్ భవనం నుంచి పాత బస్టాండ్ కాకర్లపల్లి రోడ్డు, బాలాజీ థియేటర్ మీదుగా రింగ్ సెంటర్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించడం జరిగింది. రింగ్ సెంటర్ లో జరిగిన కార్యక్రమానికి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు అమరపుడిఅమర్లపూడి శరత్ అధ్యక్షతన జరిగిన నిరసన కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు బీరెల్లి లాజరు, సిపిఐ జిల్లా నాయకులు దండా సిపిఐ జిల్లా నాయకులు దండు ఆదినారాయణ, కాంగ్రెస్ నాయకులు సామేలు మాట్లాడుతూ బిజెపి అధికారంలో వచ్చినప్పటి నుంచి రైతుల పట్ల కార్మికుల పట్ల చిత్తశుద్ధి లేకుండా వ్యవహరిస్తుందని దాంట్లోభాగంగానే రైతు వ్యతిరేక నల్ల చట్టాలను కార్మికుల కష్టపడి సాధించు కున్న కార్మిక చట్టాలను కాలరాస్తూ నేడు నాలుగు లేబర్ కోడ్లను అమలు చేయడం కోసం తీవ్రమైన ప్రయత్నం జరుగుతుందని వారు అన్నారు. వ్యవసాయ రంగాన్ని మొత్తాన్ని నేడు కార్పొరేట్ సెక్టార్లకు అప్పజెప్పి ప్రభుత్వం తన బాధ్యత నుంచి తప్పుకోవడం కోసం చూస్తున్నదని వారు అన్నారు. విద్యుత్ సవరణ బిల్లు ను ఉపసంహరించుకోవాలని, భారత దేశం పై అమెరికా 50 % సుకం విధించడాని ఎదురుకోవాలని పత్తి పడి పరిశ్రమ రంగాలలో స్వేచ్ఛ వాణిజ్యం రద్దు చేయాలని పత్తిపై 11% సూపర్ సుంకని రద్దు చేసిన నోటిఫికేషన్ ఉపసంహరించుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో అఖిలభరత ఐక్య రైతు సంఘం డివిజన్ అధ్యక్షులు ఒగ్గు నాగిరెడ్డి, బొజ్జ విశ్వనాథం, టీ యూ సి ఐ నాయకులు చెన్నారవు, సత్యం,ప్రగతిశీల మహిళా సంఘం నాయకులు అలివేలు, భద్రమ్మ, పద్మ, రాధా కాంగ్రెస్ నాయకులు గాదె చెన్నారావు, చాలాగుల్లా కృష్ణ,కంచర్ల రమేష్, భూషణం ఐ. శ్రీను, రామకృష్ణ, సిపిఐ నాయకులు యోబు, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## పడవల ద్వారానే...
## కలప అక్రమ రవాణా



- అనుకూలంగా కొండాయిగూడెం పుష్కర ఘాట్
- లక్షల్లో అక్రమం.. పట్టించుకోని అధికారులు
- కలప రవాణాపై ఆరా తీస్తున్న ఇంటిలిజెన్స్

11లో



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com





భద్రాద్రి కొత్తగూడెం

బుధవారం 26 నవంబర్ 2025




# దీక్షా దివస్ దద్దరిల్లాలి..





> తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పద్నాలుగు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈ నెల 29 వ తేదీన కొత్తగూడెంలోని జిలా పార్టీ కార్యాలయంలో జరగబోయే దీక్షా దివస్ దద్దరిల్లాలని అది చూసిన కాంగ్రెస్ పార్టీ నాయకుల గుండెల్లో వణుకుపుట్టాలని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు స్పష్టం చేశారు



## కాంగ్రెస్‌లో వణుకు పుట్టాలి

- ఈనెల 29 న గులాబీ జెండా మెరవాలి
- దీక్షా దివస్ కు గులాబీ శ్రేణులు భారీగా తరలి రావాలి
- కేసీఆర్ ను మూడోసారి ముఖ్యమంత్రి చేయడమే మన లక్ష్యం
- బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో, సూర్య (మేజర్ న్యూస్ )

తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పద్నాలుగు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈ నెల 29 వ తేదీన కొత్తగూడెంలోని జిలా పార్టీ కార్యాలయంలో జరగబోయే దీక్షా దివస్ దద్దరిల్లాలని అది చూసిన కాంగ్రెస్ పార్టీ నాయకుల గుండెల్లో వణుకుపుట్టాలని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు స్పష్టం చేశారు.మంగళవారం కొత్త గూడెంలోని జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడారు. బూతు స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు కష్టపడి పనిచేసే నాయకులు, కార్యకర్తలు తెలంగాణాకు రక్షణ కల్పించుకున్నారని, అదే ఉత్సాహంతో భారీ సంఖ్యలో జిల్లాలోని అన్ని నియోజకవర్గాల నుండి తరలివచ్చి దీక్షా దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రేగా పిలుపునిచ్చారు.జిల్లాలోని ఐదు నియోజకవర్గాలలోని అన్ని పంచాయతీ సర్పంచ్ స్థానాలను గెలిపించుకుని కేసీఆర్ కు కానుకగా ఇస్తామని ధీమా వ్యక్తంచేశారు.కేసీఆర్ ను మూడోసారి ముఖ్యమంత్రిని చేయడమే లక్ష్యంగా గులాబీ శ్రేణులు నిత్యం మిగతా 8లో







## వడ్డీ లేని రుణాలతో మహిళల పొదుపు శక్తి,
# వ్యాపార దక్షత పెరుగుతోంది

- ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు
- మహిళా శక్తితో జిల్లా అభివృద్ధి వేగవంతం అవుతుంది
- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో,సూర్య (మేజర్ న్యూస్)**

వడ్డీ లేని రుణాలతో మహిళల పొదుపు శక్తి, వ్యాపార దక్షత పెరుగుతోందని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పేర్కొన్నారు. మహిళలకు వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమం మంగళవారం కొత్తగూడెం క్లబ్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా రూ.304 కోట్ల విలువైన వడ్డీ మిగతా 8లో

## కార్పొరేషన్ శక్తివంచన
# లేకుండా కృషి చేస్తున్నా

## ప్రజల మౌలికావసరాలు తీర్చే బాధ్యత విస్మరించను





- ప్రతి బస్తి, గ్రామాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేస్తున్నాం
- ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు
- గాజులరాజం బస్తీలో రూ.45లక్షల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

**కొత్తగూడెం, సూర్య(మేజర్ న్యూస్)-**

అభివృద్ధికి కొత్తగూడెం కార్పొరేషన్ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నానని, గడిచిన రెండేళ్లకాలంలో వివిధ పథకాల్లో మంజూరైన నిధులతో రోడ్లు, డ్రైన్లు, అంతర్గత రహదారులు, విద్యుత్ వంటి అభివృద్ధి పనులు ఎనభై శాతం మేర పూర్తి చేశామని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబ శివరావు అన్నారు. మిగతా 8లో

# వడ్డీ లేని రుణాలతో మహిళల పొదుపు శక్తి, వ్యాపార దక్షత పెరుగుతోంది

(మొదటిపేజీ తరువాయి)

లేని రుణాలు విడుదల కావడం మహిళల ఆర్థిక స్వావలంబనకు తోడ్పడుతుందని చెప్పారు. రుణాలను క్రమశిక్షణతో తిరిగి చెల్లించడం వ్యాపార దక్షతను పెంపొందిస్తుందని, పెట్రోల్ బంకులు, బస్సులు, సోలార్ ప్లాంట్లు వంటి రంగాల్లో మహిళల భాగస్వామ్యం పెరుగుతుందని అభిప్రాయపడ్డారు. ఇందిరమ్మ చీరల పంపిణీ సందర్భంగా మహిళలో కనిపించిన సంతోషం ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమని తెలిపారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు ప్రతికూలంగా ఉన్నప్పటికీ ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత బస్సు ప్రయాణం, గృహ జ్యోతి, రేషన్ కార్డుల మంజూరు, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు వంటి సంక్షేమ పథకాలు ప్రజల విశ్వాసాన్ని మరింత బలోపేతం చేస్తున్నాయని అన్నారు.జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ జిల్లాకు మొత్తం రూ.10 కోట్లు 74 లక్షల విలువైన వడ్డీ లేని రుణాలను ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. అశ్వరావుపేటకు రూ.2.70



కోట్లు, భద్రాచలంకు రూ.1.51 కోట్లు, కొత్తగూడెంకు రూ.1.97 కోట్లు, పినపాక రూ.2.66 కోట్లు, ఇల్లందుకు రూ.1.38 కోట్లు కేటాయించగా, మొత్తం 11,423 మహిళా సంఘాలకు లబ్ది చేకూరిందని వివరించారు. రుణాలను సమర్థవంతంగా వినియోగించుకొని కొత్త పరిశ్రమలను స్థాపించి మహిళా కుటుంబాలు ఆర్థికాభివృద్ధి సాధించాలని సూచించారు.జిల్లా వైపు రాష్ట్ర, జాతీయ స్థాయి పరిశ్రమలు ఆసక్తి గా చూస్తున్న నేపథ్యంలో మహిళా సంఘాలు కొత్త సాంకేతిక పద్ధతులను, ప్రయోగాత్మక యూనిట్లు, మరిన్ని ఏర్పాటు చేస్తే ఉపాధి అవకాశాలు పెరుగుతాయని పేర్కొన్నారు. ఇటీవల జిల్లాకు లభించిన 'జల్ సంచయ్–జన్ భాగీదారీ' జాతీయ అవార్డు మహిళా సంఘాల సమిష్టి కృషి ఫలితమే అని కలెక్టర్ అన్నారు. మహిళ సమాఖ్య సభ్యులు పలుగు పార పట్టి ఇంకుడు గుంతలు త్రవ్వడం ద్వారానే ఇది సాధ్యమైందన్నారు. ఇంటి ఆవరణలో చిన్న యూనిట్లు ఏర్పాటు చేయడం ద్వారా మహిళలు మంచి ఆదాయం ఆర్జించవచ్చని, బ్యాంకుల నుండి అవసరమైన సహకారం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఫర్నిచర్ తయారీ శిక్షణలో మహిళల అధిక పాల్గొనడం మహిళా శక్తి ప్రతిభకు సాక్ష్యమని అన్నారు.అనంతరం లబ్ధిదారులకు కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివ రావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ చేతుల మీదుగా చెక్కులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం లో సహకార సంఘ అధ్యక్షులు మండే హనుమంతరావు, మాజీ డిసిసిబి చైర్మన్ కొత్వాల శ్రీనివాస్, గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు, కొత్తగూడెం తాసిల్దార్ పుల్లయ్య,అదనపు డి ఆర్ డి ఏ నీలేష్ డ్వాక్రా సంఘాలు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ కమిటీలతో అర్హులైన పేదలకు అన్యాయం

- సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపందా డిమాండ్
- తహశీల్దార్,ఎంపీడీఓ కార్యాలయాల వద్ద ధర్నా
- మండల అధికారులకు వినతిపత్రం అందచేత

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)**

మండల తహశీల్దార్,ఎంపీడీఓ కార్యాలయం ఎదుట సిపిఐ ఎం ఎల్ మాస్ లైన్ ప్రజాపంద ఆధ్వ ర్యంలో ధర్నా నిర్వహించారు.రాజకీయ జోక్యం,ఇందిరమ్మ కమిటీలతొ గ్రామాల్లోని ఇండ్ల కొరకు ఎదురు చూస్తున్న నిరు పేదలకు తీవ్ర అన్యాయం జరిగిందని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కొత్తగూడెం డివిజన్ కార్యదర్శి జాటోత్ కృష్ణ, జూలూరుపాడు మండల కార్యదర్శి బానోతు ధర్మ లు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీల్లో పేదలకు ఇండ్లను ఇస్తామని ప్రకటిం చిందని, అధికారంలొకి వచ్చిన అనంతరం ఇందిరమ్మ పథ కాన్ని ప్రారంభించిందని తెలిపారు. ఈ పథకాన్ని గ్రామస్థాయిలో ఇంది రమ్మ కమిటీల తీరు, రాజకీయ జోక్యం తో ఈ పథకం అధోగతిపాలు అయిందన్నారు. పథకానికి అర్హులుగా పేదలను గుర్తించేందుకు రాజకీయ జోక్యం సరైందికాదన్నారు. ప్రజా పాలన కార్యక్రమం ద్వారా గ్రామాల్లో సభలు నిర్వ హించి ప్రజల నుంచి దరఖాస్తులు స్వికరించి పేదలను గుర్తించడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. పేదలకు న్యాయం చేయా లని స్థానిక ఎమ్మెల్యే రాందాస్ నాయక్ పలుమార్లు దరఖాస్తుల ద్వారా విన్నవించినా ఫలితం శున్యమని అన్నారు.గ్రామాల్లో నిరుపేదలు కాంగ్రెస్ ప్రజా పాలనపై విసుగు చెంది ఉన్నారని,రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రభు త్వం ఇంటి స్థలం లేని పేదలను గుర్తించి ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని, ఇందిరమ్మ కమిటీల జోక్యం లేకుండా ఇందిరమ్మ ఇళ్లను మం జూరు చేయాలని జాటోత్ కృష్ణ, బానోత్ ధర్మ ప్రభుత్వానికి డిమాండ్ చేసారు.అనంతరం జూలూరుపాడు తహశీల్దార్ తూమాటి శ్రీనివాస్ కు,ఎంపీడీఓ కార్యాలయ సూపర్నెండెంట్ తాళ్లూరి రవి కి వినతి పత్రం అందచేసారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు పారుపల్లి బాబురావు,జి బాలకోటి,కంగాల వెంకటమ్మ, పద్మావతి, కల్తీ శేఖర్, శివకుమార్, రంజిత్ కుమార్, కృష్ణవేణి, అనసూయ పాల్గొన్నారు.

# దీక్షా దివస్ దద్దరిల్లాలి..

## కాంగ్రెస్ లో వణుకు పుట్టాలి..

(మొదటిపేజీ తరువాయి)

నిత్యం శ్రమించాలన్నారు.భద్రాచలంలో ఉప ఎన్నికలు ఖాయమని ఈసారి భద్రాచలంలో గులాబీ జెండా ఎగురవేయబోతున్నామని రేగా అన్నారు. మణుగూరులోని తెలంగాణా భవన్ ను దగ్గం చేసి కాంగ్రెస్ పార్టీలోని అందరూ ఒకేచోట పిట్టల్లా దొరికారన్నారు.ఈసారి కాంగ్రెస్ పార్టీ పని అస్సామే అన్నారు. పార్టీకి కట్టుబడి పనిచేసి కేసీఆర్ ఋణం తీర్చుకుంటామని అన్నారు. ఈ సమావేశంలో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర,ఇల్లందు, అశ్వారావుపేట



మాజీ ఎమ్మెల్యేలు హరిప్రియ,మెచ్చా నాగేశ్వరరావు, మాజీ జిల్లా గ్రంధాలయ చైర్మన్





దిండిగాల రాజేందర్, కొత్తగూడెం మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి , జిల్లాలోని నియోజకవర్గ పరిధిలోని నాయకులు పాల్గొన్నారు.

# కార్పొరేషన్ శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నా



(మొదటిపేజీ తరువాయి)

కొత్తగూడెం కార్పొరేషన్ 57వ డివిజన్ పరిధిలోని గాజులరాజం బస్తి, హనుమాన్ బస్తి పరిధిలో రూ.35 లక్షల వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్డుకు, రూ.10 లక్షల వ్యయంతో చేపట్టనున్న కమ్యూనిటీ హాల్ అదనపు పనులకు మంగళవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభలో కూనంనేని మాట్లాడారు. ప్రజలకు కావాల్సిన మౌలిక వసతులు కల్పించే భాధ్యతను విస్మరించబోమని, ప్రతి సమస్యను, ప్రజల ఫిర్యాదులతో పనిలేకుండా వారి అవసరాలను గుర్తించి వాటి పరిస్కారంకోసం కృషిచేస్తున్నామని తెలిపారు. పట్టణంలో శంకుస్థాపనలు పూర్తయిన అభివృద్ధి పనులు నాణ్యతతో పదికాలాలపాటు నిలిచివుండేలా చేపట్టాలని, నాణ్యత లోపిస్తే ఉపేక్షించేదిలేదని స్పష్టం చేశారు. తమ ప్రాంతంలో జరుగుతున్న అభివృద్ధి పనులను పర్యవేక్షించాల్సిన బాధ్యత కేవలం అధికారులదేకాదని ప్రజలు సైతం ఎలాంటి అనుమానాలున్న సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసి అవినీతికి చోటులేకుండా బాధ్యతా వ్యవహరించాలని కోరారు. పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని అధికారులు, గుతేదారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా, గ్రంధాలయ చైర్మన్ వీరబాబు, కాంగ్రెస్ నాయకులు నాగా సీతారాములు, కార్పొరేషన్ కమిషనర్ సుజాత, ట్రైని కమిషనర్ అభిలాష్, డిఈ రవి కుమార్, ఏఈ శ్రీకాంత్, మెప్మా డిఎంసీ రాజేష్, మాజీ కౌన్సిలర్ సాహెరా బేగం, 3టౌన్ పట్టణ కార్యదర్శి, మాజీ కౌన్సిలర్ ఎండి యూసఫ్, అబ్దుల్ రహమాన్, మసూద్, జోగం రామ్మూర్తి, బండారి రాములు, డి శ్రీను, మౌలాన, రాజు, పాపారావు, పిల్లి రామస్వామి, జయలక్ష్మి , రమ, సరోజ, రాజకుమారి, కటుకూరి అనూష పాల్గొన్నారు.



## దేవి ప్రసన్నను సన్మానించిన బీసీ సంక్షేమ సంఘ నేతలు

**ఇల్లందు ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలుగా నియమితులైన తోట ప్రసన్న ను బీసీ సంక్షేమ సంఘం నేతలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీపై తనకున్న అభిమానం మేరకు కష్ట కాలంలో సైతం పార్టీలో పనిచేయడం మూలంగా అధిష్టాన వర్గం ఆమెను గుర్తించి జిల్లా అధ్యక్ష పదవి ఇచ్చినందుకు గాను వారు కృతజ్ఞతలు తెలిపారు. దేవి ప్రసన్న సారధ్యంలో బిసి వర్గాలకు న్యాయం జరుగుతుందని వారు ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పిఏ ప్రసాద్ గౌడ్, జాతీయ సంఘం అడ్వైజర్ మిట్టపల్లి సాంబయ్య, ఉపాధ్యక్షులు మాదా శ్రీరాములు, కార్యదర్శి కుడికాల సమ్మయ్య, మహిళా సంఘం అధ్యక్షురాలు కొదురుపాక మీనాక్షి, పట్టణ అధ్యక్షులు మహంకాళి బిక్షపతి, పట్టణ మహిళా అధ్యక్షురాలు తిరుమల వేముల నరేష్, కార్యాలయ బాధ్యులు వేణు మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలి : ఐఎన్టీయూసీ డిమాండ్

**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)**
కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను చట్టబద్రత లేని నాలుగు కోడ్స్‌గా కుదించిన నిర్ణయాన్ని వెంటనే రద్దు చేయాలని కొత్తగూడెం ఏరియా ఐఎన్టీయూసీ బృందం డిమాండ్ చేసింది.దీనిలో భాగంగా సెక్రటరీ జనరల్, ఐఎన్టీయూసీ, తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డు చైర్మన్ బి. జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు జేఏసీ ఆధ్వర్యంలో మంగళవారం కొత్తగూడెం ఏరియాలోని మైన్స్, ఓపెన్ కాస్ట్, డిపార్ట్మెంట్లలో ఐఎన్టీయూసీ శ్రేణులు తీవ్ర ఆందోళనలతో నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఫిట్ కార్యదర్శిల అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ యండి.రజాక్, జాక్ నాయకులు పాల్గొని మాట్లాడారు. దేశీయ పారిశ్రామిక రంగాన్ని దేశ, విదేశీ పెట్టుబడిదారులకు ధారాధత్తం చేస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. కొత్తగూడెం ఏరియా బొగ్గు గనుల్లో, ఓపెన్ కాస్ట్ గనుల్లో మరియు డిపార్ట్మెంట్లలో కార్యాలల్లో ఉద్యోగులు నల్లబ్యాడ్జీలు ధరించి ర్యాలీలు నిర్వహించినట్లు తెలిపారు. పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ గని యాజమాన్యాలకు మెమోరాండాలు సమర్పించి, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు కోడ్స్ పత్రాలను దహనం చేయడం ద్వారా తీవ్ర నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో జెఏసి నాయకులు, సెంట్రల్ కమిటీ నాయకులు, బ్రాంచ్ కమిటీ నాయకులు, ఫిట్ కార్యదర్శిలు, ఆర్గనైజ్ సెక్రటరీ, ఆల్ కమిటీ మెంబర్స్ పాల్గొన్నారు

## సెయింట్ ఆండ్రూస్ దేవాలయంలో అంబరాన్ని అంటిన సంబరాలు

**కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)**
పట్టణ పరిధిలోని పోస్టాఫీస్ సెంటర్ సెయింట్ ఆంద్రూస్ దేవాలయం లో సెమి క్రిస్టమస్ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమనికి సెయింట్ ఆంద్రూస్ మెగా పాస్ట్రేట్ సెక్రెటరీ గోరంట్ల వినయ కుమార్ అధ్యక్షత వహించగా డోర్నకల్ అధ్యక్ష మండల కోశాధికారి రెవ.బి.సెనం రాజ్, ముఖ్య అతిధిగా కొత్తగూడెం డి యస్ పి అబ్దుల్ రహమాన్ విశిష్ట అతిధిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా రెవ.బి.సెనం రాజ్ మాట్లాడుతూ సెమీ క్రిస్మస్" అనేది ప్రాథమిక లేదా ప్రారంభ క్రిస్మస్ వేడుకలు అని పేర్కొన్నారు.అడ్వెంట్ సీజన్‌లో జరుగుతాయని ప్రభువైన యేసుక్రీస్తు సమస్త మానవాళిని తమ పాపములనుండి రక్షించడానికి ఈ భూమి మీద అవతరించాడని ఆశ్చర్యకరుడు ఆలోచనకర్త బలవంతుడైన దేవుడు నిత్యుడగు తండ్రి సమాధానకర్తయగు అధిపతి అని ఈ క్రిస్టమస్ కాలం లో క్రైస్తవ సోదరులు తమసంతోషాన్ని ఆనందాన్ని క్రీస్తు జన్మ విశేషం పంచుకొంటూ గడపాలన్నారు. అనంతరం డి యస్ పి అబ్దుల్ రహమాన్ మాట్లాడుతూ




క్రిస్మస్ పండుగకు ముందుగానే ఈ క్రిస్మస్ స్ఫూర్తి మీ జీవితాల్లోకి వెలుగును, ఆనందాన్ని నింపాలని కోరారు. ఇది శాంతి, ప్రేమ, కొత్త ప్రారంభాల సమయం. ఈ పండుగ అందరి కుటుంబాలకు సంతోషాన్ని తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నానన్నారు.ఈ పండుగ సీజన్‌లో మీరు సంతోషంగా మరియు విశ్రాంతిగా గడపాలని ఆశిస్తున్నాను. మీ కష్టానికి తగిన విశ్రాంతి తీసుకోవాలని, అదే సమయంలో పండుగ సంబరాలను తగు జాగ్రత్తగా ఆస్వాదించాలని కోరారు. కొత్తగూడెం పోలీస్ శాఖ తరుపున క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు

**అంబరాన్ని అంటిన సంబరాలు:**
ఈ కార్యక్రమంలో చిన్నారి బాలబాలికల సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు.చిన్నారుల జింగల్ బెల్స్ నృత్యాలు,కోలాటం క్రీస్తు జన్మించిన ఘట్టం నాటక ప్రదర్శన తో హోరెత్తించారు. అనంతరం రెవ.బి.సెనం రాజ్ ,డి యస్ పి అబ్దుల్ రహమాన్ లు క్రిస్టమస్ కేక్ కట్ చేశారు ఈ కార్యక్రమంలో డోర్నకల్ డయోసిస్ ఎగిసిక్యూటివ్ మెంబెర్ అల్లి ప్రకాశ రావు సింగరేణి గ్రూప్ సెక్రెటరీ బొమ్మిడిఐజాక్, రెవ .సుందరరావు, రెవ.యోసాబు,ట్రాఫిక్ ఎస్ఐ జి. ప్రవీణ్, పాస్ట్రేట్ కమీటీ మెంబెర్లు క్రైస్తావ సమాజం అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## అంగన్వాడి టీచర్ కృష్ణవేణి మృతి సిఐటియు కి తీరని లోటు

- సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏజే రమేష్

**బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్)**
మండలపరిధిలోని సారపాక కు చెందిన అంగన్ వాడి టీచర్ కృష్ణవేణి అకాల మృతి సిఐటియుకు, వారి కుటుంబానికి తీరని లోటు అని సిఐటియు జిల్లా ప్ర ధాన కార్యదర్శి ఏజే రమేష్ అన్నారు. కృష్ణ వేణి మృతదేహానికి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏజే రమేష్ పూలదండ వేసి సిఐటియు జెండా భౌతికకాయంపై కప్పి నివాళులర్పించారు.ఆమె అకాల మరణం వల్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.వారి కుటుంబానికి సానుభూతిని తెలియజేస్తూ కృష్ణవేణికి సంతాపం వ్యక్తం చేశారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఐటియు కార్యకర్తగా అంగన్వాడీ సమస్యల పైన చురుకైన కార్యకర్తగా పనిచేశారన్నారు.ఏ సమస్య వచ్చినా ముందు ఉండి అంగన్వాడి టీచర్ లను ఏకం చేసి ముందుకు నడవాలని మన సిఐటియు పిలుపు నిచ్చింది. సమస్యల పట్ల ప్రభుత్వాలు అను సరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలని ఎంతో విశ్వసంతో నమ్మకంగా సిఐటియుకు కృష్ణవేణి పని చేసిందని, ఆమె మన మధ్య లేకపోవడం చాలా బాధాకరమన్నారు. అదే విధంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కృష్ణవేణి తన చిన్నతనం నుంచే అందరి తో కలిసిమెలిసి ఉండే కృష్ణవేణి అకాల మరణం బాధాకరమైందన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి మండల కార్యద ర్శి అనసూర్య, లీల, హేమలత, కళ్యాణి, ఎల్ పద్మ, వారితో పాటు సిఐటియు అంగన్వాడి టీచర్లు ఏఐటిసి టీచర్లు, మేడిపల్లి వెంకట్, ఎస్.కె అబీద, ఎస్.కె హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప దీక్ష పరులు పాదయాత్ర

**కుల మతాలకతీతంగా ముస్లిం సోదరుడు బిక్ష ఏర్పాటు**

**ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)**



మర్కోడు శ్రీ రామాలయం నుండి పాతూరు గ్రామ శివారులోని ఉడుములగుట్ట వద్ద కొలువుదీరిన శ్రీ లక్షి నరసింహ స్వామి ఆలయం వరకు అయ్యప్ప దీక్షపరులు 8 కిలోమీటర్లు కాలినడకన పాదయాత్ర ద్వారా చేరుకొని స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు అందుకున్నారు. తదనంతరం ఆళ్లపల్లి మండల కేంద్రానికి చెందిన కాంట్రాక్టర్ ముక్తార్ పాషా కుల మతాలకతీతంగా ముస్లిం సోదరుడు అయ్యప్పలకు అన్నదానం స్వాములకి బిక్ష ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో గురు స్వాములు రణం మల్లికార్జున్,రణం శేఖర్,మోదుకుదుంపురం దయాకర్ చారి,పొదిల రాము,తాళ్ళపల్లి రమేష్,యాసరపు శ్రీను, మన్యం సుబ్బారావు, కోనేటి వీరభద్రాచారి, తాళ్లపల్లి కృష్ణారి,పాయం కోటేష్ , వల్లోజు భరత్,తాళ్లపల్లి నవీన్,స్వాములు కోతి చంద్రశేఖర్,సద్గుణ చారి, తాళ్లపల్లి శేఖర్, అశోక్,యాకయ్య, కిరణ్, సాగర్ దొడ్డి సతీష్, రామ్ చరణ్ పాల్గొన్నారు.



## కలెక్టర్ జితేష్ వి పాటిల్ ను సన్మానించిన కొత్వాల

**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)**
జాతీయస్థాయిలో జల్ సంచయ్–జన్ భాగీధారి అవార్డును పొందడాన్ని హర్షిస్తూ భద్రాద్రి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ను రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డి సిఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.కొత్తగూడెం లోని కొత్తగూడెం క్లబ్ లో మంగళవారం జరిగిన మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల పంపిణీకి వచ్చిన జిల్లా కలెక్టర్ ను కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే కూనం నేని సాంబశివరావు,కొత్వాల శాలువా బొకేలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయం చైర్మన్ పసుపులేటి వీర బాబు, కొత్తగూడెం సొసైటీ చైర్మన్ మండే వీర హనుమంతరావు,పాల్వంచ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న గౌడ్,వై వెంకటేశ్వరరావు పలువురు అధికారులు పాల్గొన్నారు.



## డిసిసి అధ్యక్షురాలిని కలిసిన మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ నాగేశ్వరరావు

**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసిసి నూతన అధ్యక్షురాలు తోట దేవిప్ర సన్నను ఇల్లందు మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కొక్కు నాగేశ్వరరావు మంగళవారం వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. త్వరలో తెలంగాణ రాష్ట్రంలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీనీ అన్నిస్థానాల్లో గెలిపించి భద్రాద్రి జిల్లా కాంగ్రెస్ పార్టీ సత్తా మరొక్కసారి తెలంగాణ రాష్ట్రానికి తెలిసేవిధంగా పార్టీశ్రేణులు శక్తి వంచన లేకుండా కృషిచేయాలని డిసిసి అధ్యక్షురాలు సూచించినట్లు కొక్కు నాగేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## రామాలయంలో అట్టహాసంగా సీతారాముల విగ్రహ ప్రతిష్ట

-మహా అన్నదానం నిర్వహించిన జననేత మడత వెంకట్ గౌడ్ దంపతులు*

**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్)**
ఇల్లందు పట్టణంలోని ఎనిమిదో వార్డు సీతారామ థియేటర్ వెనుక గల రామాలయంలో సీతారాముల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ మేరకు సీతారామ, లక్ష్మణ, హనుమాన్ విగ్రహాల ప్రతిష్టాపనతో పాటు గణపతి, దుర్గ మాత, సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, నందీశ్వరస్వామి విగ్రహాలను వేద పండితుల సమక్షంలో ప్రతిష్టించారు. ఈ నేపథ్యంలో మంగళవారం నాడు జననేత, ఇల్లందు మున్సిపల్ మాజీ చైర్మన్, వైస్ చైర్మన్ మడత రమా వెంకట్ గౌడ్ దంపతుల ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మడత దంపతుల నేతృత్వంలో నిర్వహించిన ఈ అన్నదాన కార్యక్రమానికి ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య సతీమణి లక్ష్మీ, డిఎస్పి చంద్రబాను దంపతులు ముఖ్యఅతిథులుగా హాజరవగ వారితో కలిసి మహా అన్నదానాన్ని మడత వెంకట్ గౌడ్ దంపతులు ప్రారంభించారు. ఈ అన్నదానంలో ఇల్లందు మండలం, పట్టణంలోని భక్తులు అధికసంఖ్యలో పాల్గొని స్వామివారి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ నందకిశోర్, పురోహితులు సంతోష్ శర్మ, సత్యనారాయణపురం దర్గా మాలిక్ లక్ష్మీనారాయణ, మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, ఏక్తాహౌస్ టీం సభ్యులు మామిడిశివ, కోటగిరి రాజు, మెరుగు భరత్, కంది సదానందం, మునాఫ్, రేఖ, రవి శంకర్, స్వామినాయక్, విక్కీ, గోపి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోళ్లలో దళారులకు చోటు లేదు

- రైతు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది..
- కొనుగోలు కేంద్రాలను సందర్శించిన
- కాంగ్రెస్ పార్టీ మండల యువజన అధ్యక్షులు వేముల నరేష్ బాబు...



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)**
రైతులు పండించిన ప్రతి గింజకు గిట్టుబాటు ధర కల్పించి ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, ధాన్యం కొనుగోళ్లలో దళారులకు చోటు లేదని కాంగ్రెస్ పార్టీ మండల యువజన అధ్యక్షులు వేముల నరేష్ బాబు అన్నారు. గుంపెన సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాల్లో సన్నా చిన్నకారు రైతులకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని కాంగ్రెస్ పార్టీ మండల యువజన అధ్యక్షులు దృష్టికి రైతులు తీసుకువెళ్లారు. రైతుల సమస్యలను మండల వ్యవసాయ శాఖ అధికారి జి అనుష దృష్టికి తీసుకువెళ్లగా ఆమెతో కలిసి మంగళవారం జానకిపురం గ్రామంలో ఉన్న కొనుగోలు కేంద్రాలను ఆయన సందర్శించి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతులను ఇబ్బంది పెట్టకుండా దాన్యం కాటాలు వేయాలని, కేంద్రాల్లో అధిక ధాన్యం నిలువ లేకుండా త్వరగతిగా ఎగుమతులు చేయాలని సొసైటీ సిబ్బందికి తెలియజేశారు. కొనుగోలు కేంద్రాలో సమస్యలు ఉంటే వెంటనే వ్యవసాయ శాఖ అధికారులన సంప్రదించాలని రైతులకు వ్యవసాయ శాఖ అధికారి సూచించారు. ఈ సందర్భంగా మండల యువజన అధ్యక్షులు మాట్లాడుతూ సన్న చిన్నకారు రైతులందరి ధాన్యాన్ని క్రమ పద్ధతిలో కొనుగోలు చేయాలని, కొనుగోలు కేంద్రాల్లో ఎవరు ఎక్కువ తక్కువ కాదని అందరు సమానమేనని, రైతులు పండించిన ప్రతి గిరిజన ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులు ఎవరు ధైర్య పడవద్దు అని, ప్రభుత్వ సూచించిన విధంగా ధాన్యాన్ని ఎగుమతి చేస్తే సన్న రకానికి రూ 500 లు బోనస్ లభిస్తుందని, రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన సాగిస్తుందన్నారు. సన్న చిన్నకారు రైతుల సమస్యలను మండల యువజన అధ్యక్షుడు దృష్టికి తీసుకువెళ్లగా వెనువెంటనే సమస్య పరిష్కారం కోసం వ్యవసాయ శాఖ అధికారులకు తెలియపరిచి సమస్య పరిష్కరించినందుకు రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో రైతులు, సొసైటీ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# కార్మిక హక్కులను కాలరాస్తున్న కేంద్రప్రభుత్వం

- కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడులను తక్షణమే రద్దుచేయాలి
- ఐఎన్టీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రటరీ భుక్య నాగేశ్వరరావు



**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్)**
కేంద్రప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను తీవ్రంగా ఖండిస్తూ వాటిని వెంటనే రద్దుచేయాలని డిమాండ్ చేస్తూ కోయగూడెం ఓసి కార్యాలయంలో మంగళవారం ఐఎన్టీయూసీ యూనియన్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ భూక్యా నాగేశ్వరరావు, ఫిట్ సెక్రెటరీ కోసూరి సత్యనారాయణల ఆధ్వర్యంలో కార్మికులతో కలిసి ధర్నా చేపట్టడం జరిగింది. ఈ నేపథ్యంలో కోయగూడెం ఓపెన్ కాస్ట్ మేనేజర్ శ్రీనివాస్ కు నాలుగు లేబర్ కోడులను తక్షణమే రద్దుచేయాలి కోరుతూ వినతిపత్రాన్ని అందజేసారు. ఈ సందర్భంగా కార్మికనేతలు భుక్య నాగేశ్వరరావు, సత్యనారాయణలు మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్లు దేశంలోని కార్మికుల హక్కులను హరించేలా రూపొందించబడ్డాయనీ కనీస వేతనాలు, సామాజిక భద్రత, యూనియన్ హక్కులు, సురక్షితమైన పనిపరిస్థితులు ఇవన్నీ తీవ్రమైన సంక్షోభంలోకి నెట్టివేయబడుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. పని గంటలను పెంచేప్రయత్నం, శాశ్వత ఉద్యోగాలను కాంట్రాక్టరైజ్ చేసే విధానాలు, కార్మికులకు ఉన్న న్యాయపరమైన రక్షణలను తగ్గించే చర్యలు ఇవన్నీ దేశవ్యాప్తంగా అసంతృప్తి, ఆందోళనలకు దారితీస్తున్నాయన్నారు. కేంద్రం ప్రవేశపెట్టిన ఈ లేబర్ కోడులతో కార్మికవర్గం అసహనం, అసంతృప్తితో ఉన్నాయని తెలిపారు. కార్మికహక్కులను కాపాడేందుకు ఈ అన్యాయపూరిత నాలుగు లేబర్ కోడ్లను వెంటనే వెనక్కి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో అన్నికార్మిక సంఘాలు ఐక్యంగా సమన్వయంతో కార్మికుల హక్కుల కొరకు తీవ్ర పోరాటాలకు కార్యాచరణ చేపడతామని వారు హెచ్చరించారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఐఎన్టీయూసీ అసిస్టెంట్ ఫిట్ సెక్రెటరీ బాసు, డీరిలే ఇంచార్జ్ రామకృష్ణ, శ్రీనివాస్, సేఫ్టీ, మైన్ కమిటీ మెంబర్స్, ఐఎన్టియుసి యూనియన్ నాయకులు, సానుభూతిపరులు, తదితరులు పాల్గొన్నారు.

# అధికారుల నిర్లక్ష్యంతో రోగ పీడుతులుగా మారుతున్న పంచాయతీ ప్రజలు

**జనసేన అధ్యక్షుడు షేక్ రహీం ఆరోపణ..**
**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్)**
సంబంధిత గ్రామ పంచాయతీ అధికారుల నిర్లక్ష్యంతో రోజు రోజుకి పట్టణ ప్రజలు రోగాల బారిన పడి అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారని జనసేన పార్టీ మండల అధ్యక్షుడు షేక్ రహీం ఆరోపించారు. మండల కేంద్రంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ మండల కేంద్రం లో గ్రామపంచాయతీ పారి శుద్యం విషయంలో అధికారులు పట్టినట్లు వ్యవహరించడం తీరుపై ఆయన మండిపడ్డారు పారిశుద్ధ్యం పడకేసి పట్టణ ప్రజలు వాంతులు విరోచనాలతో అనారోగ్యం బారిన పడి ఇబ్బం దులు పడుతున్న గ్రామపంచాయతీ పారిశుద్ధ్యన్ని పట్టించుకునే నాధుడు కరువయ్యాడని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలు పరిష్కారం చేయడంలో విఫలమైన నాయకులు పట్టణంలో ఉన్న వాటర్ ట్యాంకులు శుభ్రంగా లేకపోవడంతో కలుషిత నీరు తాగి గత 15 రోజులుగా పట్టణ ప్రజలు వాంతులు విరోచనాలతో ఆస్పత్రులు పాలవు తున్న స్పందించాల్సిన సంబంధిత అధికారులలో చలనం లేకపోవడం దురదృష్టకరమన్నారు. ఈ క్రమంలోనే వాటర్ ట్యాంక్ లో ఉన్న మంచినీళ్లు శాంపిల్స్ తీసుకొని ల్యాబ్ లలో పరీక్షలు చేయించాలని ఆయన అధికారులను డిమాండ్ చేశారు మేజర్ గ్రామపంచాయతీ అయినప్పటికీ అధికారుల అలసత్వం కార ణంగా పారిశుద్ధ నిర్వహణలో పూర్తిగా విఫలమయ్యారని ఆయ న ఆరోపించారు. బాలాజీ టాకీస్ సెంటర్ లో డ్రైనేజీలలో దుర్వాసన వెదజల్లుతుంటే ప్రజలు తీవ్ర ఇబ్బం దులను ఎదుర్కొంటున్నారని ఆయన ధ్వజమెత్తారు. ప్రజలు అన్ని గమనిస్తూనే ఉన్నారని త్వరలోనే ప్రజలు సరైన గుణపాఠం చెబుతారని అన్నారు.



# పడవల ద్వారానే...కలప అక్రమ రవాణా

- అనుకూలంగా కొండాయిగూడెం పుష్కర ఘాట్
- లక్షల్లో అక్రమం..పట్టించుకోని అధికారులు
- కలప రవాణాపై ఆరా తీస్తున్న ఇంటిలిజెన్స్





**మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)**
టేకు స్మగ్లర్లు గోదావరిని రహదారిగా మార్చుకుని లక్షల రూపాయల విలువ చేసే టేకు దిమ్మలను పడవల ద్వారా మణుగూరు మండలానికి తరలిస్తు న్నారు. కొండాయిగూడెం పుష్కర ఘాట్ సాక్షిగా అక్ర మార్కులు బరితెగిస్తున్నారు.తక్కువ సమయంలో ఎక్కువ లాభాలు అక్రమ వ్యాపారంపై దృష్టి సారిస్తు న్నారు.ఆవలి ఒడ్డు నుండి పుష్కర ఘాట్ వద్దకు చేర్చి అక్కడనుండి గుట్టుచప్పుడు కాకుండా అర్ధరాత్రి దాటిన తర్వాత టాటా ట్రాలీల ద్వారా ఇతర ప్రాంతాలకు తర లిస్తున్నారు.ట్రాలీల ద్వారా మణుగూరులోని కొందరు బడా బాబుల గోడౌన్లకు చేర్చుతున్నారు.వర్షాకాలం మొదలు నుండి గోదావరి నదిని అడ్డాగా చేసుకుని కొంతమంది పడవలు నడిపే వారు అక్రమ టేకు కలప వ్యాపారంపైనే దృష్టి పెట్టారు.వరదలకు కొట్టుకువచ్చిన పెద్ద పెద్ద టేకు దిమ్మలను ఒడ్డుకు చేర్చి వారికి కావల సిన సైజుల్లో మిషన్ల ద్వారా అక్కడే కటింగ్ చేసి రవాణా చేస్తున్నారు.వర్షాకాలం వచ్చిందంటే కొందరు పడవలు నడిపేవారు బహిరంగంగానే టేకు బిజినెస్ చేస్తున్నారు. కానీ సంబంధిత అటవీశాఖ అధికారులు ఇక్కడకు వచ్చి చర్యలు తీసుకున్న దాఖలాలు లేవని చెప్పొచ్చు.పట్ట పగలు వచ్చి టేకు కలపను చూసుకుని రాత్రి వేళల్లో రవాణా జరుగుతున్నా సంబంధిత అటవీ శాఖ అధికారులు స్పందించకపోవడం పట్ల పలు అను మానాలు వ్యక్తమవుతున్నాయి.

**అక్రమ టేకు రవాణాపై ఆరా తీస్తున్న ఇంటిలిజెన్స్**

మణుగూరు కొండాయిగూడెం గోదావరి నది పుష్కర ఘాట్ కేంద్రంగా జరుగుతున్న టేకు కలప అక్రమ రవాణాపై ఇంటిలిజెన్స్ ఆరా తీస్తున్నట్లు సమాచారం.లక్షల రూపాయల అక్రమ కలప వ్యాపారంపై సంబంధిత అటవీశాఖ అధికారులు ఇంకా దృష్టి సారించకపోవడం పట్ల అధికారులు ఆరా తీసే పనిలో పడ్డారని తెలిసింది. గత మూడు రోజులుగా సూర్య దినపత్రిక కొండాయిగూడెం గూడెం వద్ద ఉన్న టేకు అక్రమ కలప రవాణా ఆనవాళ్లు..గో దారి రహదారి.. అనే కథనాలు చర్చగా మారాయి.



## హత్యాయత్నం కేసులో నిందితుల అరెస్ట్

**అశ్వరావుపేట టౌన్, సూర్య మేజర్ న్యూస్)**
అశ్వరావుపేట మండల పరిధిలోని నారం వారి గూడెం గ్రామ రెవెన్యూ పరిధిలోని ఐదు ఎకరాల వ్యవసాయ భూమి విషయంలో సోమవారం కర్రలూ కత్తులతో ఇరు వర్గాలు దాడి చేసుకున్న సంగతి తెలిసిందే. ఇదే గ్రామానికిచెందిన మంగా వెంకటేశ్వర్లు మంగా గణేష్ లపై కత్తులతో దాడి చేసిన ముగ్గురు వ్యక్తులు గేదెల విష్ణుమూర్తి, గేదెల సురేష్, గేదెల వినయ్ అలియాస్ నాగులను అశ్వారావుపేట పోలీసులు అదుపులోకి తీసుకొని దమ్మపేట మెజిస్ట్రేట్ ముందు హాజరు పరచగా వారిని సత్తుపల్లి జైలుకు రిమాండ్ కు తరలించారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన నాగాసీతారాములు

**లక్ష్మిదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్)**
మండలపరిధిలోని కారుకొండ రామవరం శ్రీనిధి ఫంక్షన్ హాల్ లో కాంగ్రెస్ నాయకులు భుక్యా జోషీరాం, నీల దంపతుల కుమారుడు అభిషేక్,రాజేశ్వరి వివాహ విందు వేడుకల్లో టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదిం చారు.ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ జిల్లా జనరల్ సెక్రెటరీ దేవిలాల్ నాయక్ , మాజీ జడ్పిటిసి నందు నాయక్ , ఓబీసీ జిల్లా సెక్రెటరీ బొబ్బాల.వెంకట్ యాదవ్,యు వజన కాంగ్రెస్ నాయకులు ఏనుగుల.పవన్ కుమార్, మహేష్,కుమార్,రాజగోపాల్, శ్రీధర్ మరియు బంధుమిత్రులు పాల్గొన్నారు

# వడ్డీలేని రుణాలు మహిళలకు ఆర్థిక భరోసా

- చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే పాయం



**మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)**
గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో వడ్డీ లేని రుణాల చెక్కులను స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పంపిణీ చేశారు. గుట్టమల్లారం లోని హనుమాన్ ఫంక్షన్ హాలులో మంగళవారం రూ,2, కోట్ల 66, లక్షల విలువగల చెక్కులను 2945 మహిళా సంఘాలకు అందజేశారు. మహిళల జీవన ప్రమాణాలను మెరుగుపరచడం స్వయం ఉపాధి అవకా శాలను విస్తరించడం..గ్రామీణ కుటుంబాల ఆర్థిక స్థిరత్వాన్ని బలోపేతం చేయడం అనే లక్ష్యాలతో ఈ రుణాలు అందజేయబడినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.వడ్డీ లేని రుణాలు మహిళలకు నిజమైన ఆర్థిక భరోసాను అందించడమే కాకుండా, గ్రామస్థాయి అభివృద్ధిలో మహిళల పాత్రను మరింత బలోపేతం చేస్తున్నాయని ఆయన తెలిపారు.మహిళా గ్రూపులు బలపడితే కుటుంబాలు బలపడతాయని.. కుటుంబాలు బలపడితే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని.. ఇదే పినపాక అభివృద్ధి దిశ అని పేర్కొన్నారు.కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు ఆనందం వ్యక్తం చేస్తూ, ప్రభుత్వ ప్రోత్సాహం తమ కుటుంబాలకు కొత్త ఆశలు, అవకాశాలు అందిస్తోందని అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ విద్యా చందన , ఎంపిఓ వెంకటేశ్వరరావు,పి ఆర్ డి ఏ బాబు , సీడీపీఓ జయలక్ష్మి ,ఎంఎంఎస్ మౌనిక , ఏడు మండలాల ఏపీఎం లు, ప్రభుత్వ అధికారులు, మండల అధ్యక్షులు పీరినాకి నవీన్, టౌన్ అధ్యక్షులు శివ సైదులు, పినపాక నియోజకవర్గం యూత్ అధ్యక్షులు తరుణ్ రెడ్డి, శివాలయం చైర్మన్ కూచిపూడి బాబు , మైనారిటీ అధ్యక్షులు రహీం పాషా, కాటబోయిన నాగేశ్వరరావు, నియోజకవర్గ ముఖ్య నాయకులు, మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మహిళా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గొత్తి కోయ ఆదివాసీలకు ఎస్టి కుల ధ్రువీకరణ పత్రం మంజూరు చేయాలి

-వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రేసు ఎల్లయ్య



**ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)**
గొత్తికోయ వలస ఆదివాసీల సమస్యలు పరి ష్కరించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రేసు ఎల్లయ్య అన్నారు. ఈ మేరకు మంగళవారం ఐటిడిఏ కార్యాలయం ముట్టడించి సాగు చేస్తున్న పోడు భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలని ధర్నా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వలస ఆదివాసీలు సాగు చేసు కుంటున్నా పోడు భూముల పట్ల ఫారెస్ట్ అధికా రుల దౌర్జన్యాలు వెంటనే ఆపాలని ఆదివాసీ లకు ఎస్టి కుల ధ్రువీకరణ పత్రం మంజూరు చేయాలని ఇందిరమ్మ ఇండ్లు విద్య వైద్యం విద్యుత్ రహదారుల సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సతీష్, మాజీ జెడ్పిటిసి గొగ్గెల లక్ష్మి,నరేష్, సోనా,మా దయ్య,అనిల్, దేవయ్య తదితరులు పాల్గొన్నారు.







# మహిళలు అన్ని రంగాలలో రాణించాలి..

- ఎమ్మెల్యే జారే ఆదినారాయణ..
- స్వయం సహాయక సంఘాల మహిళలకు వడ్డీ లేని రుణాల పంపిణీ

**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్)**

మహిళలు అన్ని రంగాలలో రాణించి రాజకీయ రంగంలో అధిక ప్రాధాన్యత కలిగి ఉండాలని అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని పట్వారి గూడెం గ్రామంలోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో జరిగిన నియోజకవర్గస్థాయి ఇందిరమ్మ స్వయం సహాయక సంఘాల డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాలు పంపిణీ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పాల్గొని మహిళలను ఉద్దేశించి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మహిళల అభివృద్ధి కోసం ఎన్నో సహాయక కార్యక్రమాలను అమలు చేసిందన్నారు. గ్రామాలలో నివసించే మహిళలకు చేయూతనివ్వడం కోసం స్వయం ఉపాధి రంగాలలో మహిళలు మహారాణులు లా జీవనం సాగించాలని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం మహిళలకు పెద్దపీట వేసే క్రమంలో ఉచిత బస్సు, ఇందిరమ్మ ఇళ్లు, సన్న బియ్యం, ఉచిత కరెంటు, లాంటి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను మహిళలను దృష్టిలో ఉంచుకొని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సారథ్యంలో మహిళలకు గౌరవాన్ని పెంచే దిశగా ప్రభుత్వం పయనిస్తుందన్నారు. ఈ క్రమంలోనే నియోజకవర్గంలోని మారుమూల గ్రామాలకు సైతం అన్ని సౌకర్యాల ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేశానని ఆయన తెలిపారు. నియోజకవర్గంలోని మారుమూల గ్రామం అయినటువంటి కావడిగుడ్ల, చెన్నాపురం గ్రామాలను తీర్చిదిద్దిన ఘనత తనకు ఉందన్నారు. పార్టీలు ముఖ్యం కాదని ప్రజా సంక్షేమమే ముఖ్య లక్ష్యమన్నారు. ఎవరు ఏ పార్టీలో ఉన్నా ప్రజలకు చేసిన పనే శాశ్వతంగా కనిపిస్తుందని ఆయన పేర్కొన్నారు. నియోజకవర్గ పరిధిలో విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం సబ్ స్టేషన్ లు చేపట్టామని రైతులకు లోవల్టేజి సమస్యలు రా తలెత్తకుండా అన్ని విద్యుత్ సౌకర్యాలను ఏర్పాటు చేశామని అన్నారు. ఈ దిశలోనే జరగనున్న స్థానిక సర్పంచ్ ఎన్నికలలో 60 శాతం సర్పంచి పదవులకు మహిళలకు ప్రాధాన్యత కలిగించామని తెలిపారు. ప్రతి మహిళ సామాజిక స్పృహ కలిగి ఉండాలని ఎటువంటి సమస్యలు తలెత్తిన ఎదుర్కొనే దిశగా పయనించాలన్నారు. అనంతరం ఇందిరమ్మ స్వయం సహాయక డ్వాక్రా మహిళలకు రూ 2 కోట్ల 70 లక్షలు వడ్డీ లేని రుణాలు చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ వేణుగోపాల్, తహసిల్దార్ వాణి మండల అభివృద్ధి అధికారి రవీంద్రారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ వాసం రాణి శ్రీనివాస్, జిల్లా సమైక్య అధ్యక్షురాలు సోయం సుశీల, జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షురాలు హారిక, అశ్వరావుపేట ఆత్మ కమిటీ చైర్మన్ సుంకుపల్లి వీరభద్రం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మద్దిశెట్టి సత్యప్రసాద్, నియోజవర్గ మహిళా బాధ్యురాలు పొదిలి జ్యోతి, ఏపీఎం శశి కుమార్, మండల కాంగ్రెస్ నాయకులు రావు గంగాధరరావు, ఎర్రా వసంతరావు, గ్రామ కమిటీ అధ్యక్షుడు బొల్లికొండ నాగేశ్వరరావు, యువజన నాయకుడు వాసం వేణు, మండల యువ మోర్చా అధ్యక్షుడు కాకా రమేష్, నాలుగు మండలాల ఏపీఎంలు, మహిళా సంఘాల బాధ్యులు పాల్గొన్నారు.



## డిసిసి అధ్యక్షురాలికి శుభాకాంక్షలు తెలిపిన
## ఏఐసీసీ జాతీయ కోఆర్డినేటర్ ఖాజా గౌస్

**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్)-**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసిసి నూతన అధ్యకురాలు తోట దేవి ప్రసన్నను ఏఐసీసీ నేషనల్ కోఆర్డినేటర్ ఖాజా గౌస్ మొయినుద్దీన్ మంగళవారం వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా పుష్ప గుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశార. త్వరలో తెలంగాణ రాష్ట్రంలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీనీ అన్నిస్థానాల్లో గెలిపించి భద్రాద్రి జిల్లా కాంగ్రెస్ పార్టీ సత్తా మరోక్కసారి తెలంగాణ రాష్ట్రనికి తెలిసేవిధంగా పార్టీశ్రేణులు శక్తివంచన లేకుండా కృషిచేయాలని డిసిసి అధ్యక్షురాలు సూచించినట్లు ఖాజా గౌస్ తెలిపారు. జిల్లాలో మొదటిసారి ఒక మహిళనేతకు జిల్లాపగ్గాలు అప్పజెప్పడం శుభ పరిణామం అని ఖాజా గౌస్ మొయినుద్దీన్ పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో సీని యర్ కాంగ్రెస్ నాయకులు ఎల్.కృష్ణ, ఎండీ అఫ్సర్, సైదులు తదితరులు పాల్గొన్నారు.





# ధాన్యం కొనుగోలు కేంద్రాలతో దళారులను అక్రమాలకు అడ్డుకట్ట

- రైతులకు మద్దతుధర కల్పించేందుకు విక్రయ కేంద్రాలు దోహదం
- కొనుగోలు కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించండి
- పెనగడపలోధాన్యం కొనుగోలుకేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కూనంనేని

**చుంచుపల్లి,సూర్య(మేజర్ న్యూస్)**

ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుతో రైతుల శ్రమను దోచుకునే దళారివ్యవస్థకు అడ్డుకట్టపడుతుందని, రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికాభివృద్ధి సాధించాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. చుంచుపల్లి మండలం పెనగడప గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, కొత్తగూడెం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలుకేంద్రాన్ని మంగళవారం అయన ప్రారంభించారు. అనంతరం జరిగిన రైతు సభలో కూనంనేని మాట్లాడుతూ రైతులకు మద్దతుధర కల్పించేందుకు, రవాణాభారాన్ని తగ్గించేందుకు సహకార సంఘాల ద్వారా నియోజకవర్గ వ్యాపితంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని, రైతులు పండించిన ప్రత్తిగింజను కొనుగోలు చేసేవిధంగా ఏర్పాట్లు జరిగాయన్నారు. ధాన్యం కొనుగోలు విషయంలో అధికారులు ఎటువంటి అలసత్వం వహించకుండా, నాణ్యతా ప్రమాణాల పేరుతో రైతులను ఇబ్బంది పెట్టకుండా, తరుగు పేరుతో కోత విధించకుండా సత్వరమే కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో కొనుగోలు కేంద్రాల నిర్వహణలో ఏమైనా సమస్యలు తలెత్తితే, తమ దృష్టికి తీసుకురావాలని, తక్షణమే పరిష్కరించడానికి కృషి చేస్తానని రైతులకు హామీ ఇచ్చారు. ముఖ్యంగా, కొనుగోలు చేసిన ధాన్యం యొక్క బస్తాలను తరలించడంలో ఆలస్యం జరగకుండా, ఎప్పటికప్పుడు మిల్లులకు చేరేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. రైతులకు చెల్లించాల్సిన నగదును కూడా త్వరగా వారి ఖాతాల్లో జమ చేయాలన్నారు. టార్పాలిన్లు, తూకాల పరికరాలు, తగిన బస్తాల కొరత లేకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సిన బాధ్యత అధికారులదేనన్నారు. ఈ నూతన కేంద్రం ఏర్పాటుతో పెనగడప పరిసర గ్రామాలకు చెందిన రైతులు తమ ధాన్యాన్ని అమ్ముకోవడానికి దూరం వెళ్లాల్సిన ఇబ్బందులు తొలగాయన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా, సంఘం అధ్యక్షులు మండే హన్మంతరావు, ఉపాధ్యక్షులు కూచుపూడి జగన్, తహసీల్దార్ కృష్ణ ప్రసాద్, ఎంపిడివో సుభాషిణి, ఏఓ రామేశ్వరి, నాయకులు సలిగంటి శ్రీనివాస్, వీరస్వామి, వి మల్లికార్జున్, సుధాకర్, మన్నే వెంకన్న, హుమయున్, తోట రాజు, జగదాంబ, స్థానిక రైతులు పాల్గొన్నారు.



## పుట్టినరోజు వేడుకలో పాల్గొన్న మాజీ ఎంపీటీసీ సతీష్ కుమార్

**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)**
జూలూరుపాడు మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు సాయిల నాగేశ్వరరావు మనుమల పుట్టినరోజు వేడుకల్లో జూలూరుపాడు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కాకర్ల మాజీ ఎంపీటీసీ పొన్నెకంటి సతీష్ కుమార్ పాల్గొన్నారు. చిన్నారులు హన్షిత్, ప్రయాష్ ల మొదటి పుట్టినరోజు వేడుకలో పాల్గొన్న సతీష్ కుమార్ చిన్నారులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమం జూలూరుపాడు మండల యువజన కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు జిడుగు రాఘవ,మండల నాయకులు వేల్పుల నరసింహారావు, చెరుకుమల్లి నవీన్ కుమార్,క ళ్యాణపుగిరి, కంచిపోగు రాజేశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

**-నల్ల బ్యాడ్జిలు ధరించి ఉద్యోగుల నిరసన**
**- ఐఎన్టియుసి ఆధ్వర్యంలో జి.ఎం కు మెమోరాండం**
**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)**
కేంద్రప్రభుత్వం 29 చట్టాలుగా ఉన్న లేబర్ కోడ్స్ ను 4 కోడ్ లుగా నల్ల చట్టాలుగా ప్రవేశ పెట్టడాన్ని వ్యతిరేకిస్తూ ఉద్యోగులందరూ ఐఎన్టియుసి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన తెలిపారు.దీనిలో భాగంగా కొత్తగూడెం జనరల్ మేనేజర్ శాలెం రాజుకు మెమరాండం అందచేశారు. కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను 4 నాలుగు లేబర్ కోడ్స్ గా మార్చి కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ సూచన మేరకు సింగరేణి వ్యాప్తంగా మంగళవారం రోజున కొత్తగూడెం ఏరియాలో ఉన్న మైన్స్, ఓపెన్ కాస్ట్, డిపార్ట్మెంట్లలో జాయింట్ యాక్షన్ కమిటీగా ఏర్పడి నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన వ్యక్తం చేస్తూ ఆల్ హెచ్వోడీలకు మెమొరండం అందచేశారు. ఈ సందర్భంగా అన్ని సంఘాలు ఐఎన్టియూసీ, ఏఐటీయూసీ, సిఐటియు, హెచ్ఎంఎస్, టీబీజీకేయస్, యూనియన్ నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎస్కే.గౌస్, ఫిట్ కార్యదర్శులు చిలుక రాజయ్య, గోపు కుమార్ స్వామి, ఎండి.సత్తార్ పాష, సిహెచ్.సాగర్, ఈ.మోహన్ రెడ్డి, కే.నటరాజ్, మల్లికార్జున్ రావు, సెంట్రల్ నాయకులు, సకినాల సమ్మయ్య, పోశం శ్రీనివాస్, ఏం కొమరయ్య, బ్రాంచ్ సెక్రెటరీ కాసాల సమ్మయ్య, సంఘవీర ఐమన్స్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ బొజ్జ వెంకటస్వామి, అసిస్టెంట్ ఫిట్ సెక్రెటరీ భరత్, భాను కమల్, నాగ మోహన్, సాంబమూర్తి, బాలు, అంకుష్, నజీర్, కొప్పుల కుమార్, హైమద్, సలిగంటి శ్రీనివాస్,బాబా ద్దీన్, జడల చంద్రశేఖర్, గుంట పరుశురాం, సుతుకు జయరాజ్, తెల్లాకుల రమేష్, డి.శ్రీనివాస్, ఘన్ శ్యామ్, రమేష్, శ్రీనివాస్, కిరణ్,ఆల్ మైన్స్, సేఫ్టీ,టెంపుల్, కమిటీ మెంబర్స్, నాయకులు కార్యకర్తలు, ఉద్యోగులు, డివిఎస్ఆర్ కార్మికులు, పాల్గొన్నారు.

### సైబర్ క్రైమ్ బారినపడి నగదును కోల్పోయిన

# బాధితుడికి రిఫండ్ అందజేత

**భద్రాద్రి కొత్తగూడెం,,సూర్య(మేజర్ న్యూస్)**
జూలూరుపాడు మండలానికి చెందిన జ్యోతిబసు అనే సైబర్ క్రైమ్ బాధితుడికి సైబర్ నేరంలో అతడు పోగొట్టుకున్న మొత్తం నగదు రూ 3, లక్షల 21,వేలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులు, జూలూరుపాడు పోలీస్ అధికారుల సహాయంతో తిరిగి అతని ఖాతాలో జమ చేయించడం జరిగింది.జ్యోతిబసు అనే ఆటో డ్రైవర్ కి ఒక గుర్తు తెలియని వ్యక్తి గత నెలలో చుంచుపల్లి లోని ఒక పెట్రోల్ బంకు వద్ద పరిచయమై అతని వద్ద నుండి 3,21,000/- రూపాయలను ఆన్లైన్ బ్యాంకింగ్ ద్వారా మోసం చేయడం జరిగింది.డబ్బులు పోగొట్టుకున్న బాధితుడు కొత్తగూడెం సైబర్ సెక్యూరిటీ బ్యూరోను సంప్రదించి ఫిర్యాదు చేయగా తక్షణమే స్పందించిన సైబర్ క్రైమ్ పోలీసులు నిందితుల అకౌంట్లోని బాధితుని డబ్బును ఫ్రీజ్ చేయించడం జరిగింది.అనంతరం జూలూరుపాడు పోలీస్ అధికారుల సహాయంతో కోర్టు ఉత్తర్వుల ద్వారా బాధితుడికి తన సొమ్మును తిరిగి అతని అకౌంట్లో జమ చేయించారు. గత కొంతకాలంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సైబర్ నేరస్తులు మీసేవ కేంద్రాలు,మినీ ఏటిఎం సెంటర్లు,పెట్రోల్ బంకులు,వ్యాపారస్తులను లక్ష్యంగా చేసుకొని సైబర్ నేరాలకు పాల్పడుతున్నారు.సైబర్ నేరగాళ్లు వ్యాపారస్తుల వద్దకు వచ్చి తమకు నగదు అవసరం ఉందని,తమ బంధువులు ఆన్లైన్ ద్వారా డబ్బులు పంపిస్తారని,ఎంతోకొంత కమీషన్ ఆశ చూపించి వారిని నమ్మించి,ఆన్లైన్లో మరొక సైబర్ నేరస్తుడి ద్వారా డబ్బులు వేయించి,వీరి వద్దనుండి కమీషన్ మినహాయించి నగదును తీసుకొని వెళ్ళిపోతారు.అనంతరం డబ్బులు ఆన్లైన్లో పంపిన వ్యక్తి చేత సైబర్ క్రైమ్ జరిగినట్లుగా ఫిర్యాదు చేస్తారు.దీని వల్ల కమిషన్ తీసుకొని డబ్బులు ఇచ్చిన వారి అకౌంట్ ఫ్రీజ్ అవుతుంది.అతని అకౌంట్ కి వచ్చిన డబ్బుకు సమానమైన డబ్బు హోల్డ్ అయ్యి,నిందితులకి వెళ్ళిపోతుంది.అంతేకాకుండా వారి మీద సైబర్ క్రైమ్ రిపోర్ట్ అవుతుంది.కాబట్టి అందరూ ఇటువంటి సైబర్ నేరాలపట్ల అప్రమత్తంగా ఉండాలని,ఎవరైనా కొత్త వ్యక్తులు మీ వద్దకు వచ్చి,ఆన్లైన్ ట్రాన్స్ఫర్ చేస్తాము,మాకు నగదు ఇవ్వండి అని సంప్రదిస్తే వాళ్ళు కచ్చితంగా సైబర్ నేరస్తులే అయి ఉంటారని గ్రహించాలి.వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ కి రహస్యంగా సమాచారం అందించి సైబర్ నేరాలకు ప్రజలు గురికాకుండా చూడాలని కొత్తగూడెం సైబర్ క్రైమ్ డిఎస్పి బి.అశోక్ తెలిపారు.



**డిజిటల్ అరెస్ట్,ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్,పార్ట్ టైం జాబ్ వంటి సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండండి: డిఎస్పి అబ్దుల్ రెహమాన్**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గత కొంతకాలంగా నమోదవుతున్న డిజిటల్ అరెస్ట్,ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్స్, పార్ట్ టైం జాబ్ ఫ్రాడ్స్ వంటి సైబర్ నేరాలు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్ తెలిపారు.సిబిఐ,ఈ డీ,ఐబీ,రా వంటి ప్రముఖ ఏజెన్సీల పేరుతో నకిలీ అధికారులు ఆడియో,వీడియో కాల్స్ ద్వారా వారి పేరు మీద లేదా వారి కుటుంబ సభ్యుల పేరు మీద కేసు నమోదయిందని,విచారణ జరుగుతుందని,వారి వివరాలు, బ్యాంక్ అకౌంట్లు,ఫిక్స్ డిపాజిట్ వివరాలు అన్నీ తెలియజేయాలని బెదిరిస్తే ఎవరూ నమ్మవద్దని సూచించారు.స్థానిక పోలీసుల ముందస్తు సమాచారంతో మాత్రమే ఎటువంటి విచారణయినా జరుగుతుందని ప్రజలందరూ గ్రహించి అప్రమత్తంగా ఉండాలని అన్నారు.డబ్బును సులభంగా,వేగంగా సంపాదించాలనే అత్యాశతో లేదా ఫేస్బుక్,ఇన్స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియా ద్వారా పరిచయమైన వ్యక్తుల వలలో పడి వారు చెప్పిన విధంగా నకిలీ కంపెనీలలో ఇన్వెస్ట్మెంట్ చేస్తూ చదువుకున్నవారే పెద్ద మొత్తంలో నగదును నష్టపోతున్నారని తెలిపారు.సైబర్ నేరాల నివారణకు అప్రమత్తతే ప్రధాన ఆయుధమని,సైబర్ నేరాలకు గురికాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని,అపరిచిత వ్యక్తులు,అపరిచిత వ్యక్తుల నుండి వచ్చే ఫోన్ కాల్స్ కు,మెసేజ్ లకు స్పందించవద్దని,సైబర్ నేరాలను స్థానిక పోలీస్ స్టేషన్లో గాని,జిల్లా సైబర్ సెక్యూరిటీ బ్యూరోలో గానీ లేదంటే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు.

## కార్మిక కోడ్లు 40 కోట్ల అసంఘటిత కార్మికులకు చారిత్రాత్మక లాభం

- **కొన్ని సంఘాలు రాజకీయ ప్రయోజనాల కోసం కార్మికులను తప్పుదోవ పట్టిస్తున్నాయి**
- **సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్:**

**కొత్తగూడెం సింగరేణి సూర్య (మేజర్ న్యూస్)**
కొత్తగూడెంలోని బీ ఎం ఎస్ భవన్‌లో కార్పొరేట్ ఏరియా అధ్యక్షులు జీ.వి. కృష్ణారెడ్డి అధ్యక్షతన మంగళవారం జరిగిన సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో, ఏ బి కే ఎం ఎస్ కార్యదర్శి పి. మాధవ నాయక్ పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు కార్మిక కోడ్లు కార్మికులందరికీ అనుకూలంగా ఉండడంతో బి ఎం ఎస్ వాటిని పూర్తిగా స్వాగతిస్తున్నదని తెలిపారు.వలస పాలన కాలంలోని పాత చట్టాలను మార్పు చేసి, ఈ కోడ్లు ఈ చట్టాలను పూర్తిగా ఆధునిక, పారదర్శక, ఏకీకృత, కార్మిక-కేంద్రిత వ్యవస్థను తీసుకువస్తున్నాయని చెప్పారు. 14 జాతీయ కార్మిక సంస్థల వేదిక" అయిన కాన్సెంట్ ఈ సంస్కరణలను వికసిత భారత్ 2047 లక్ష్యానికి దారితీసే చారిత్రాత్మక అడుగుగా అభివర్ణిస్తోందని వివరించారు.అసంఘటిత, వలస, గిగ్, ప్లాట్‌ఫారమ్, అనధికార రంగాల దాదాపు 40 కోట్ల మంది కార్మికులు తొలిసారిగా చట్టబద్ధమైన సామాజిక భద్రత వ్యవస్థలోకి రావడం ఈ కోడ్లు అత్యంత కీలకమైన ప్రయోజనమని చెప్పారు. ఈ ఎస్ ఐ సి తరహా ఆరోగ్య సేవలు, పింఛన్-లింక్ ప్రయోజనాలు, ప్రసూతి రక్షణ, వికలాంగుల సహాయం, సంక్షేమ పథకాల పోర్టబిలిటీ వంటి సేవలు ఇప్పుడు అందుబాటులోకి రానున్నాయి.ప్రతి కార్మికుడికి ఫార్మల్ అపాయింట్మెంట్ లెటర్ తప్పనిసరి★ కావడం, అలాగే జాతీయ కనీస వేతనం కంటే తక్కువ వేతనం దేశంలో ఎక్కడ అమలు చేయకూడదనే నిబంధన వల్ల అనౌపచారిక ఒప్పందాలు, అన్యాయ కత్తిరింపులు, సేవా రికార్డు లేమి వంటి దోపిడీలు తగ్గిపోతాయని తెలిపారు. డిజిటల్ వేతన వ్యవస్థలు పారదర్శకత మరియు బాధ్యతను పెంచుతాయన్నారు.కార్మిక భద్రత, వ్యావసాయిక ఆరోగ్యం, భద్రత కమిటీలు, సాంకేతికత ఆధారిత తనిఖీలు, మహిళా కార్మికుల భద్రత వంటి అంశాలపై కోడ్లు తీసుకొచ్చిన మెరుగుదలలు అంతర్జాతీయ ప్రమాణాలకు తగినవని పేర్కొన్నారు.ఈ కోడ్లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, యాజమాన్య సంస్థలు, కార్మిక సంఘాలు, నిపుణులతో జరిగిన విస్తృత సంప్రదింపుల ఫలితమని, కొన్ని రాజకీయ ప్రయోజనాల కోసం పనిచేసే సంఘాలు కార్మికులను తప్పుదారి పట్టిస్తున్నందుకు విచారం వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో టీఎస్ పవన్ కుమార్ (ఆర్గనైజింగ్ సెక్రటరీ, స్టాండరైజేషన్ కమిటీ సభ్యులు), బి. రామ్ సింగ్, జి. వెంకటరెడ్డి, ఎం. శ్రీనివాస్, వినయ్ (ఉపాధ్యక్షులు),మొగిలి పాక రవి, నాగప్రసాద్, ఉట్ల గణేష్, ఏ. వెంకటేశ్వర్లు,ఠాగూర్, బాలకృష్ణ, శివ, డి. నాగేశ్వరరావు,వీర కుమార్, రాజేష్, సుధాకర్ తదితర ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.





## కెసిఆర్ ముఖ్యమంత్రిగా
# నిలబెట్టడమే మా ధ్యేయం

- మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరావు

**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)**
కెసిఆర్ ను తెలంగాణ ముఖ్యమంత్రిగా నిలబెట్టడమే మా ధ్యేయమని మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరావు పేర్కొన్నారు.మంగళవారం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో వనమా మాట్లాడారు. నలభై సంవత్సరాలు కాంగ్రెస్‌లో ఉన్నా, తెలంగాణ సాధించిన కెసిఆర్ పిలుపు మేరకు బిఆర్ఎస్ లో చేరానన్నారు. తనకు పదవులు నాకు కొత్తవి కాదని ... నలభై ఏళ్ల రాజకీయ జీవితం లో ఎన్నో దెబ్బలు తిన్నాను, ఎన్నో అష్టకష్టాలు ఎదుర్కొన్నానన్నారు.ఏది ఏమైనా—నా కర్తవ్యాన్ని, నా ధర్మాన్ని నిబద్ధతతో కొనసాగిస్తానన్నారు. ఈ నెల 29వ తేదీన జరగనున్న దీక్ష దివాస్ కార్యక్రమాన్ని ఐకమత్యంతో జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.



## ఖమ్మం డీసీసీ నూతన అధ్యక్షులు నూతి సత్యనారాయణకు సన్మానం

-శాలువా కప్పి సన్మానించిన మంగీలాల్ నాయక్

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)**
ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షులు నియమితులైన నూతి సత్యనారాయణ ను జూలూరుపాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాలోత్ మంగీలాల్ నాయక్ శాలువాతో సత్కరించారు. మంగళవారం వైరా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాసు నాయక్ సమక్షంలో నూతనంగా నియమితులైన డిసిసి అధ్యక్షులు సత్యనారాయణ కు శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలోమండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు లచ్చు నాయక్, ఒబిసి సెల్ మండల అధ్యక్షుడు గోపు రామకృష్ణ నాయుడు,అనిల్ నాయక్, మెంతుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పుట్టినరోజు వేడుకలో పాల్గొన్న
# మాజీ ఎంపీటీసీ సతీష్ కుమార్

**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)**
జూలూరుపాడు మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు సాయిల నాగేశ్వరావు మనుమల పుట్టినరోజు వేడుకల్లో జూలూరుపాడు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కాకర్ల మాజీ ఎంపీటీసీ పొన్నెకంటి సతీష్ కుమార్ పాల్గొన్నారు. చిన్నారులు హన్విత్, ప్రయాష్ ల మొదటి పుట్టినరోజు వేడుకలో పాల్గొన్న సతీష్ కుమార్ చిన్నారులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమం జూలూరుపాడు మండల యువజన కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు జిడుగు రాఘవ,మండల నాయకులు వేల్పుల నరసింహారావు, చెరుకుమల్లి నవీన్ కుమార్,కల్యాణపు గిరి, కంచిపోగు రాజేశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# జల్ సంచయ్-జన్ భగీదారి అవార్డు అందుకున్న ఎంపీడీవో

**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)**
ఆరవ జాతీయ జల అవార్డులు, అలాగే జల్ సంచయ్-జన్ భగీదారి అవార్డులను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ , డి ఆర్ డి ఓ విద్యా చందన చేతుల మీదుగా టేకులపల్లి ఎంపీడీవో బి. మల్లేశ్వరి అందుకున్నారు. జల్ సంచయ్, జన్ భగీదారి కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసినందుకు ,సౌత్ జోన్ క్యాటగిరి మూడులో భద్రాద్రి కొత్తగూడం జిల్లా ఎంపికైంది. సోమవారం జరిగిన అవార్డుల ప్రదానం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్ ,కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. తెలంగాణలో 33 జిల్లాల్లో ఆరు జిల్లాలను ఎంపిక చేయగా, అందులో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కూడా ఒకటి. అవార్డుతో పాటు రూ.25 లక్షలు ఇప్పటికే ఖాతాలోకి పంపినట్లు తెలిపారు.గత మే నెల 1వ తేదీన ప్రారంభించిన జలశక్తి పనులు ,మొత్తంగా కలెక్టర్ తనే స్వయంగా ఇంకుడు గుంతలు, పారంపొండ్లు, వాటర్ కన్జర్వేషన్ పనులు చేపట్టడంతో ఈ అవార్డు ప్రధాన చేశారని తెలిపారు.




# గొల్లపల్లిలో ఇందిరమ్మ చీరల పంపిణీ



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)**
మండలంలోని గొల్లపల్లి గ్రామపంచాయతీ లో ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులుకోరం కనకయ్య ఆదేశాల మేరకు, ఇందిరా మహిళా శక్తి స్వయం సహాయక సంఘం అక్కా, చెల్లెళ్లకు రేవంతన్న కానుకగా చీరల పంపిణీ వివో అధ్యక్షురాలు పొగాకు లక్ష్మి గ్రామ దీపిక కక్కెర్ల రోజా ఆధ్వర్యంలో మంగళవారం పంపిణీ చేశారు. ఈ పంపిణీ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దోర్నాల విజయ మోహన్ రావు , ఇల్లందు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ బుర్ర ధర్మయ్య గౌడ్ , యాసారపు నరసయ్య గౌడ్ ,మొగలగాని .రాజుగౌడ్ ,దోర్నాల శ్రీనివాస్,వల్లాల కృష్ణ గౌడ్,పొగాకు రాజేందర్, వల్లాల రామారావు గౌడ్, బొమ్మర్ల .శ్రీనివాస్ గౌడ్, ఆకుల .వెంకటేశ్వరరావు, యాసారపు జానయ్య గౌడ్, యాసారపు మహేష్ గౌడ్, బండి శంకర్ గౌడ్ , డ్వాక్రా మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన భవన్ అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

**మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)**
మండలపరిధిలోని వాసవి నగర్ లోని గిరిజన భవన్ అభివృద్ధి పనులకు రూ,35 లక్షల వ్యయంతో అధునాతన కిచెన్, విశాలమైన డైనింగ్ షెడ్, సీలింగ్ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మంగళవారం శంకుస్థాపన చేశారు. పినపాక నియోజకవర్గ అభివృద్ధి యాత్రలో మరో కీలకమైన మైలురాయి నమోదు అయిందన్నారు. ప్రజల అవసరాలను ముందుంచుకుని, గిరిజన సమాజ అభ్యున్నతికి కట్టుబడి పని చేస్తున్నామన్నారు. ఆధునిక వంటశాల, విశాలమైన డైనింగ్ షెడ్ నిర్మాణాలు..సీలింగ్ పనులు వంటి అత్యవసర వసతులు త్వరలో అందుబాటులోకి రాబోతున్నాయన్నారు.గిరిజన భవన్ ఒక గిరిజన సమాజానికి కేంద్రబిందువుగా, సమావేశాలు, శిక్షణలు, సామాజిక కార్యక్రమాలు, సంక్షేమ కార్యక్రమాల నిర్వహణకు ప్రధాన కేంద్రంగా ఉన్న నేపథ్యంలో, ఈ వసతుల విస్తరణ ప్రజలకు గొప్ప ఉపశమనం కలిగించనుందనే విషయం స్పష్టంగా కనిపిస్తోందన్నారు.కార్యక్రమంలో తహశీల్దార్ నరేష్,ఎంపిడి వెంకటేశ్వర్లు,ఎం ఈ ఓ స్వర్ణ జ్యోతి ,ఐ టి డి ఏ ఏ ఈ ప్రసాద్ , కాటబోయిన నాగేశ్వరరావు, మండల అధ్యక్షులు పీరినాకి నవీన్, టౌన్ అధ్యక్షులు శివ సైదులు, శివాలయం చైర్మన్ కూచిపూడి బాబు, అధ్యక్షులు రాంబాబు , ఆదివాసి నాయకులు, మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు ముగ్గురు క్రీడాకారిణిలు ఎంపిక

**చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్)**
జాతీయ సబ్ జూనియర్ కబడ్డీ టోర్నమెంట్ కు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుండి స్నేహప్రియ, నిహారిక, అంజుశ్రీ ముగ్గురు క్రీడాకారిణిలు ఎంపికయ్యారని, వీరు ఈనెల 27నుండి 30 వరకు హర్యానా లో జరగబోయే 35 వ జాతీయ సబ్ జూనియర్ కబడ్డీ పోటీల్లో పాల్గొంటారని, జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కే . స్వాతిముత్యం మంగళవారం ప్రకటన ద్వారా తెలిపారు. భద్రాద్రి జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు జారే ఆదినారాయణ, చైర్మన్ చీకటి కార్తీక్ వారికి అభినందనలు తెలుపుతూ జాతీయ స్థాయి కబడ్డీ పోటీలో ముగ్గురు క్రీడాకారిణిలు పాల్గొనడం జిల్లాకు గర్వకారణమని జాతీయస్థాయి కబడ్డీ పోటీలో ముగ్గురు మంచి ప్రతిభ కనబరిచి రాష్ట్రానికి, జిల్లాకు మంచి పేరు ప్రఖ్యాతలు తేవాలని, ఆకాంక్షించారు. జిల్లా కోశాధికారి కూరాకుల నరేష్, జిల్లా జాయింట్ సెక్రెటరీస్, ఉపాధ్యక్షులు అభినందనలు తెలియజేశారు.





## ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ చేసిన లేళ్ల వెంకటరెడ్డి

**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)**
మండలంలోని గాంధీ నగర్, అనంతారం, సాయిరాం తండా గ్రామ పంచాయతీల్లో స్వయం సహాయక సంఘాల్లోని మహిళలకు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు లేళ్ల వెంకటరెడ్డి ఇందిరా మహిళా శక్తి చీరలను పంపిణీ చేసారు.వైరా నియోజక వర్గ శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ ఆదేశాల మేరకు చీరలను అందించామని వెంకటరెడ్డి తెలిపారు.భారతదేశం తొలి మహిళా ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ జయంతి ని పురస్కరించుకొని ఈ నెల 19న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లాంఛనంగా ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీని ప్రారంభించారని వెంకటరెడ్డి తెలిపారు. జూలూరుపాడు మండలంలోని గ్రామాల్లో డ్వాక్రా స్వయం సహాయక సంఘాల మహిళలకు ఏకరూప చీరలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాలోతు మంగీలాల్ నాయక్,వెంగనపాలెం మాజీ ఎంపీటీసీ దుద్దుకూరి మధుసూదన్ రావు,ఉసికెల వెంకటేశ్వర్లు, కొరసా రమేష్, మల్కం వీరభద్రం, హలావత్ రఘు, బానోత్ రాంజీ, కిషన్,సుమలత,కోటేష్ పాల్గొన్నారు.




## స్కేటింగ్ లో గోల్డ్ మెడల్ సాధించిన బండ్ల పునర్వి

**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)**
జూలూరుపాడు మండలం పాపకొల్లు గ్రామానికి చెందిన విశ్రాంత ఎంఈఓ మద్దిశెట్టి వెంకటేశ్వరరావు మనుమరాలు బండ్ల పునర్వి స్కేటింగ్ విభాగంలో గోల్డ్ మెడల్ సాధించింది.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వివిధ జిల్లాల విద్యార్థులకు రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన స్కేటింగ్ పోటీలలో పునర్వి విజేతగా నిలిచి జాతీయస్థాయి స్కేటింగ్ పోటీలకు ఎంపికయ్యింది.అంతర్జాతీయ జిఓ ఫెడరేషన్ సారథ్యంలో ఇండో అమెచ్యూర్ జీవో అసోసియేషన్ సంస్థ ఆధ్వర్యంలో 3వ జాతీయ స్థాయి సబ్ జూనియర్ విభాగంలో నేషనల్ జీవో ఛాంపియన్ 2025 పోటీలను ఒరిస్సా రాష్ట్రంలోని పూరీ లో నవంబర్ 22 నుంచి 24వ తేదీలో నిర్వహించారు. స్కేటింగ్ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయిలో విజేతగా పునర్వి నిలిచింది. స్కేటింగ్ విభాగంలో విజేతగా నిలిచిన పునర్వికి గోల్డ్ మెడల్ తో పాటు మెమెంటో పత్రాన్ని అందచేసారు.జాతీయస్థాయిలో గోల్డ్ మెడల్ సాధించిన పునర్వి తల్లిదండ్రులు బండ్ల శ్రీధర్ ప్రసన్న లక్ష్మీ తమ కుమార్తె సాధించిన పథకాన్ని చూసి మురిసిపోయారు. తమ పాఠశాలలో 8వ తరగతి విద్యనభ్యసిస్తున్న విద్యార్థిని జాతీయ స్థాయిలో బంగారు పతకం సాధించడంతో భాష్యం విద్యాసంస్థ యాజమాన్యం పునర్వి ని శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు.పునర్వి తాత డాక్టర్ మద్దిశెట్టి వెంకటేశ్వర రావు,అమ్మమ్మ పద్మావతి,బంధువులు పునర్విని అభినందించారు.

## టియూసిఐ జిల్లా రాజకీయ శిక్షణ తరగతులు జయప్రదం చేయండి

**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)**
ఈనెల 27న ఉర్దూగర్ లో జరిగే ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టియూసిఐ) జిల్లా రాజకీయ శిక్షణ తరగతులు జయప్రదం చేయాలని కోరుతూ మంగళవారం స్థానిక డిపార్ట్మెంట్లలో కరపత్రాలతో ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో టియూసిఐ జిల్లా సహాయ కార్యదర్శి పి సతీష్, జిల్లా ఉపాధ్యక్షులు వైగోపాలరావు మాట్లాడుతూ జిల్లాలో కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి కార్మికుల అవగాహన పెంచుటకు రాజకీయ క్లాసులు నిర్వహిస్తున్నామని ఈ క్లాసులకు అన్ని వర్గాల కార్మికులుహాజరై జయప్రదం చేయాలని కోరారు. కార్మికుల సమస్యలపై రాజీ లేని పోరాటం చేస్తున్న టియూసిఐ బలోపేతంకై రాజకీయ శిక్షణ తరగతుల ఉపయోగపడతాయన్నారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాస్తూ ఇటీవల కాలంలో నాలుగు లేబర్ కోడ్లను అమలు చేస్తూ తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా భవిష్యత్తులో ఉద్యమలు నిర్వహించుటకు రాజకీయ శిక్షణ తరగతులు ఉపయోగపడతాయన్నారు. కార్మికులను కట్టు బానిసలుగా చేసేందుకు కార్పొరేట్ శక్తులకు ఉపయోగపడే విధంగా కార్మిక



చట్టాలను మార్చిన నరేంద్ర మోడీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలన్నారు. కార్మికులకు సమాన పనికి సమాన వేతనాలు అమలు కావడంలేదన్నారు. సింగరేణి మున్సిపల్ ఆటో.కేజీబీవీ. ఆశ అంగన్వాడి వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు అమలు కావడం లేదని వారు అన్నారు. ఈ తరుణంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకు వచ్చిన కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా నిర్వహిస్తున్న క్లాసులను జయప్రదం చేయుటకై అన్ని రంగాల కార్మికుల పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో భగవాన్, శిరీష, కృష్ణ పూర్ణ, పోశం, పద్మ, జవహర్లాల్, గంగ పాల్గొన్నారు.

## నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలి

**-జేఏసీ సంఘాల ఆధ్వర్యంలో పత్రాల దగ్ధం**
**కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్)**
నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని జేఏసీ సంఘాల ఆధ్వర్యంలో పత్రాలను దగ్ధం చేశారు. అనంతరం మేనేజర్ మురళి కి మెమొరండం ఇవ్వడం జరిగింది.అనంతరం నాయకులు మాట్లాడారు.కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్స్ తీసుకొని వచ్చి కార్మికులు హక్కులను కాల రాస్తుంది.కేంద్రప్రభుత్వం 29 కార్మిక చట్టాలను తొలగించి, 4 చట్ట స్వభావం లేని కోడ్లుగా మార్చడాన్ని సింగరేణి కార్మిక సంఘాలన్నీ ముక్తకంఠంతో వ్యతిరేకిస్తున్నాయన్నారు. కొత్త కోడ్స్ ను రద్దు చేసి పాత 29 చట్టాలనే కొనసాగించాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. గతంలో కేంద్రం తీసుకువస్తున్న నాలుగు లేబర్ కోడ్ లు రద్దు చేయాలని కార్మిక సంఘాలన్నీ ధర్నాలు, ఆందోళనలు, సమ్మెలు చేసినా కేంద్రం పెడచెవిన పెట్టిందని, కార్పొరేట్ కంపెనీలు, పెట్టుబడిదారుల కోసమే కేంద్రం పనిచేస్తుందని ఆరోపించారు.ఎట్టి పరిస్థితుల్లోనూ ఆ నాలుగు కోడ్ లను అనుమతించమని వాటిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అన్ని గనుల డిపార్టుమెంట్లలో నల్ల బ్యాడ్జీలతో నిరసనలు తెలపడం జరిగింది, ఈ నెల 26 ఉదయం 11 గంటలకు జిల్లా కలెక్టర్లకు మెమోరండాలు ఇవ్వడం, అదే రోజు సాయంత్రం 3.30కు సింగరేణి వ్యాప్తంగా అన్ని జీఎం కార్యా



లయాల ముందు ధర్నా చేసే కార్యక్రమాలను నిర్వహించనున్నట్టు వివరించారు. ఈ నిరసన కార్యక్రమాలకు అన్ని సంఘాల కార్యకర్తలు, నాయకులు, కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ, ఐఎన్టీయూసీ, సీఐటీయూ, టీబీజీకేఎస్ ముఖ్యనాయకులు టిబిజికెఎస్ చీఫ్ జనరల్ సెక్రటరీ కాపు కృష్ణ, ఏఐటీయూసీ నాయకులు పిట్ సెక్రటరీ ఏం ఆర్ కే ప్రసాద్ , ఐఎన్ టీ యూసీ వైస్ ప్రెసిడెంట్ రజాక్, సిఐటియు నాయకులు శ్రీరామ్మూర్తి ఏఐటియుసి, ఐ ఎన్ టి యు సి, సిఐటియు, టీబీజీకేఎస్ ముఖ్య నాయకులు గడప రాజయ్య, గోపు కుమార్, విప్లవ కుమార్, హీరోలాల్, విజయ్, జీఎస్ శ్రీనివాస్, ఆంజనేయులు, వసంత్, మంగన్ రవి, రాజ్ కుమార్, సంతోష్,తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త నాలుగు కార్మిక కోడ్లను రద్దు చేయాలి

**కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్)**
కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త నాలుగు కార్మిక కోడ్లను ఎస్ సీ ఎం ఎల్ యూ , ఐఎన్ టీ యూ సీ తీవ్రంగా వ్యతిరేకిస్తోందని కొత్తగూడెం బ్రాంచ్ ఉపాధ్యక్షులు రజాక్ పేర్కొన్నారు.ఈ మేరకుఐ ఎన్ టీ యూ సీ సెక్రటరీ జనరల్ బి. జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు, కొత్తగూడెం బ్రాంచ్ ఉపాధ్యక్షులు రజాక్ పర్యవేక్షణ లో మంగళవారం సత్తుపల్లి లో సత్తుపల్లి ఏరియా జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ కి మెమొరాండం అందజేయడం జరిగింది. ఈ కోడ్లు మైనింగ్ కార్మికుల జీవితాన్ని, భద్రతను ప్రమాదంలోకి నెడుతున్నాయన్నారు.కార్మికుల ప్రధాన డిమాండ్ లను వివరించారు:సామాజిక భద్రతకు ముప్పు: పీ ఎఫ్, ఈ ఎస్ ,గ్రాట్యుటీ ప్రయోజనాలు తగ్గించడం. హక్కులపై పరిమితులు: ట్రేడ్ యూనియన్ హక్కులు, సమ్మెలపై ఆంక్షలు.. పని గంటల పెంపు: 12 గంటల షిఫ్టుల ప్రతిపాదనతో భద్రతా ప్రమాదాలు



పెరగడం.. ఉద్యోగ భద్రత లేమి: సరైన ప్రక్రియ లేకుండా తొలగింపుకు అవకాశం.తమ జాతీయ నాయకత్వం (డాక్టర్ జి. సంజీవ రెడ్డి, ఆల్ ఇండియా ఐ ఎన్ టీ యూ సీ అధ్యక్షుడు) మార్గదర్శకత్వంలో, ఈ కార్మిక వ్యతిరేక నిబంధనలను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ స్థానిక జనరల్ మేనేజర్ ద్వారా మేనేజింగ్ డైరెక్టర్ కి విజ్ఞప్తి చేశామన్నరు.ఈ కార్యక్రమలో నాయకులు క్రాంతి కుమార్, రామారావు ,బాలాజీ,పోచం శ్రీనివాస్, మల్లారపు కొమరయ్య, కొలుగూరి వెంకటస్వామి ,మురళి ,రవిశంకర్ ,ఖాజా, చాంద్ ,ఐ వి రెడ్డి, శ్రీధర్, బుల్లెట్ సురేష్ ,శ్రీనివాస్ ,సందీప్ ,దావూద్ ,రాము ,రాంబాబు, శ్రీధర్, అఫ్రోజ్, పాషా, రాజశేఖర్,కిరణ్ ,గోపి,విజయ్ ఇతర ముఖ్య నాయకులు ,కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు

# నాలుగు లేబర్‌కోడ్‌ల అమలుతో శ్రామికవర్గంపై దాడి

- కార్మిక ప్రజా సంఘాలు చేపట్టిన నిరసనలకు సిపిఎం సంపూర్ణ మద్దతు
- సామినేని రామారావు హత్యకు కారణమైన దోషులపై చర్యలు తీసుకోవడంలో పోలీస్ యంత్రాంగం నిర్లక్ష్యం
- విలేఖరుల సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు




**కొత్తగూడెం, సూర్య(మేజర్ న్యూస్)**

నాలుగు లేబర్‌కోడ్‌ల అమలు కోసం కేంద్రం నోటిఫికేషన్ విడుదల చేయడం శ్రామికవర్గంపై దాడి అని, దీన్ని రాష్ట్రాలు కచ్చితంగా అమలు చేయాలని కేంద్రం ఒత్తిడి చేయడం అప్రజాస్వామికమని, హక్కులనూ కాలరాయడ మేనని సీపీఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు అన్నారు. స్థానిక మంచికంటి భవన్లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ యాజమాన్యాలకు పూర్తి అనుకూలంగా లేబర్‌కోడ్‌లు తెచ్చి, అమలు చేయాలని రాష్ట్రాలపై ఒత్తిడి చేస్తూ కేంద్రం తెచ్చిన నోటిఫికేషన్‌ను పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు. ఈ కోడ్‌లు కార్మికవర్గానికి తీవ్ర నష్టం కలిగిస్తాయని తెలిపారు. ఈ లేబర్‌కోడ్‌లలో కనీసవేతనం నిర్వచనాన్ని అస్పష్టంగా పేర్కొన్నారని అన్నారు. కార్మిక యూనియన్లకు సమ్మె చేసే హక్కును, వేతనాల కోసం యజమాన్యంతో చర్చించే హక్కునూ లేకుండా చేశారని విమర్శించారు. కార్మికశాఖను పనికిరాని సంస్థగా మార్చేశారని, అధికారులను ఫెసిలిటేటర్లుగా పేర్కొన్నారని తెలిపారు. గిగ్ వర్కర్లను కార్మికులుగా గుర్తించలేదని తెలిపారు. కార్మికరంగం రాష్ట్రాల పరిధిలో ఉంటుందని, దాన్ని కూడా కేంద్రం పరిధిలోకి తీసుకుంటోందని విమర్శించారు.కార్మికవర్గంపై దాడి చేయడం అంటే మొత్తం ప్రజలపైదాడి చేయడమేనని తెలిపారు. దీనికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఈనెల 26న కార్మిక సంఘాలు చేపట్టిన ఆందోళనను సీపీఐ(ఎం) పూర్తిగా సమర్థిస్తుందని తెలిపారు.ఆపరేషన్ కగార్ పేరుతో గిరిజనులపై దాడి ఎన్‌కౌంటర్ల పేరుతో రాష్ట్ర ప్రభుత్వం మావోయిస్టులను కాల్చి చంపుతోందని, ఆపరేషన్ కగార్ పేరుతో గిరిజన ప్రజానీకంపై యుద్ధం చేస్తోందని తెలిపారు. కార్పొరేట్ సంస్థలు అడవి, సహజ వనరులు, ఖనిజాల పై కన్నేశాయని, వాటికోసం మావోయిస్టుల ఎన్‌కౌంటర్ల పేరుతో గిరిజనులను తరిమేసి, అడవులను కార్పొరేట్లకు అప్పగించడం కోసం కేంద్రం చేస్తున్న కుట్రల్లో భాగమే మావోయిస్టుల హత్యలని అన్నారు. ఇటీవల జరిగిన ఎన్‌కౌంటర్లన్నీ బూటకమని, వేర్వేరు చోట్ల తలదాచుకున్న వారందరినీ పట్టుకెళ్లి కాల్చి చంపుతున్నారని తెలిపారు. సిపిఎం సీనియర్ నాయకులు సామినేని రామారావును హత్య చేసిన దోషులను పట్టుకొని శిక్షించడంలో పోలీస్ యంత్రాంగం మీనమేషాలు లెక్కిస్తున్నారని ఆరోపించారు. రాజకీయ ఒత్తిళ్లకు లొంగకుండా నిష్పక్షపాతంగా విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పోలీసుల తీరుకు నిరసనగా కూడా ఆందోళన చేయాల్సి ఉంటుందని హెచ్చరించారు.

**ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా జిల్లా అభివృద్ధికి ఇచ్చిన హామీలు అమలు చేయాలి : సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య**

జిల్లాలో ముఖ్యమంత్రి పర్యటన ఉంటుందని ప్రకటనలు వస్తున్నాయని ఈసారి జిల్లాకు వస్తున్న ముఖ్యమంత్రి ఎన్నికలకు ముందు ఈ జిల్లా అభివృద్ధికి ఇచ్చిన హామీలను అమలు చేయడానికి కృషి చేయాలని కోరారు. జిల్లాలో ఎర్త్ యూనివర్సిటీ ప్రారంభోత్సవానికి వస్తున్న ముఖ్యమంత్రి ఈ జిల్లా సాగునీటి వనరుకు ప్రధాన ప్రాజెక్టు అయినటువంటి సీతారామ ప్రాజెక్టు నిర్మాణ పనులు పూర్తి చేసి జిల్లాకు నీరు అందించే కృషి చేయాలని డిమాండ్ చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి అవసరమైన నిధులు కేటాయించాలని అందుకు ముఖ్యమంత్రి పర్యటన ఈ జిల్లాకు ఉపయోగపడాలని ఆయన సూచించారు. జిల్లాలో ఉన్న ప్రధాన సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకురావడానికి ముఖ్యమంత్రిని కలిసే అవకాశం సిపిఎం బృందానికి కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ కే బ్రహ్మచారి లిక్కి బాలరాజు పాల్గొన్నారు.



# నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలి

**-జేఏసీ సంఘాల ఆధ్వర్యంలో పత్రాల దగ్ధం**

**కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్)**



నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని జేఏసీ సంఘాల ఆధ్వర్యంలో పత్రాలను దగ్ధం చేశారు. అనంతరం మేనేజర్ మురళి కి మెమోరండం ఇవ్వడం జరిగింది.అనంతరం నాయకులు మాట్లాడారు.కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్స్ తీసుకోని వచ్చి కార్మికులు హక్కులను కాల రాస్తుంది.

కేంద్రప్రభుత్వం 29 కార్మిక చట్టాలను తొలగించి, 4 చట్ట స్వభావం లేని కోడ్లుగా మార్చడాన్ని సింగరేణి కార్మిక సంఘాలన్నీ ముక్తకంఠంతో వ్యతిరేకిస్తున్నాయన్నారు. కొత్త కోడ్స్ ను రద్దు చేసి పాత 29 చట్టాలనే కొనసాగించాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. గతంలో కేంద్రం తీసుకువస్తున్న నాలుగు లేబర్ కోడ్ లు రద్దు చేయాలని కార్మిక సంఘాలన్నీ ధర్నాలు, ఆందోళనలు, సమ్మెలు చేసినా కేంద్రం పెడచెవిన పెట్టిందని, కార్పొరేట్ కంపెనీలు, పెట్టుబడిదారుల కోసమే కేంద్రం పనిచేస్తుందని ఆరోపించారు.

ఎట్టి పరిస్థితుల్లోనూ ఆ నాలుగు కోడ్ లను అనుమతించమని వాటిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అన్ని గనుల డిపార్టుమెంట్లలో నల్ల బ్యాడ్జీలతో నిరసనలు తెలపడం జరిగింది, ఈ నెల 26 ఉదయం 11 గంటలకు జిల్లా కలెక్టర్లకు మెమోరండాలు ఇవ్వడం, అదే రోజు సాయంత్రం 3.30కు సింగరేణి వ్యాప్తంగా అన్ని జీఎం కార్యాలయాల ముందు ధర్నా చేసే కార్యక్రమాలను నిర్వహించనున్నట్టు వివరించారు. ఈ నిరసన కార్యక్రమాలకు అన్ని సంఘాల కార్యకర్తలు, నాయకులు, కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎఐటీయుసీ, ఐఎన్టీయూసీ, సీఐటీయూ, టీబీజీకేఎస్ ముఖ్యనాయకులు టిబిజికెఎస్ చీఫ్ జనరల్ సెక్రటరీ కాపు కృష్ణ, ఏఐటీయూసీ నాయకులు పిట్ సెక్రటరీ ఏం ఆర్ కే ప్రసాద్ , ఐఎన్ టీ యూసీ వైస్ ప్రెసిడెంట్ రజాక్, సిఐటియు నాయకులు శ్రీరామ్మూర్తి ఏఐటియుసి, ఐ ఎన్ టి యు సి, సిఐటియు, టీబీజీకేఎస్ ముఖ్య నాయకులు గడప రాజయ్య, గోపు కుమార్, విప్లవ కుమార్, హీరోలాల్, విజయ్, జీఎస్ శ్రీనివాస్, ఆంజనేయులు, వసంత్, మంగన్ రవి, రాజ్ కుమార్, సంతోష్,తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన భవన్ అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన



**మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)**

మండలపరిధిలోని వాసవి నగర్ లోని గిరిజన భవన్ అభివృద్ధి పనులకు రూ,35 లక్షల వ్యయంతో అధునాతన కిచెన్, విశాలమైన డైనింగ్ షెడ్, సీలింగ్ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మంగళవారం శంకుస్థాపన చేశారు. పినపాక నియోజకవర్గ అభివృద్ధి యాత్రలో మరో కీలకమైన మైలురాయి నమోదు అయింన్నారు. ప్రజల అవసరాలను ముందుంచుకుని, గిరిజన సమాజ అభ్యున్నతికి కట్టుబడి పని చేస్తున్నామన్నారు. ఆధునిక వంటశాల, విశాలమైన డైనింగ్ షెడ్ నిర్మాణాలు..సీలింగ్ పనులు వంటి అత్యవసర వసతులు త్వరలో అందుబాటులోకి రాబోతున్నాయన్నారు.గిరిజన భవన్ ఒక గిరిజన సమాజానికి కేంద్రబిందువుగా, సమావేశాలు, శిక్షణలు, సామాజిక కార్యక్రమాలు, సంక్షేమ కార్యక్రమాల నిర్వహణకు ప్రధాన కేంద్రంగా ఉన్న నేపథ్యంలో, ఈ వసతుల విస్తరణ ప్రజలకు గొప్ప ఉపశమనం కలిగించనుందనే విషయం స్పష్టంగా కనిపిస్తోందన్నారు.కార్యక్రమంలో తహశీల్దార్ నరేష్,ఎంపిఓ వెంకటేశ్వర్లు,ఎం ఈ ఓ స్వర్ణ జ్యోతి ,ఐ టి డి ఏ ఏ ఈ ప్రసాద్ , కాటబోయిన నాగేశ్వరరావు, మండల అధ్యక్షులు పీరినాకి నవీన్, టౌన్ అధ్యక్షులు శివ సైదులు, శివాలయం చైర్మన్ కూచిపూడి బాబు, అధ్యక్షులు రాంబాబు , ఆదివాసి నాయకులు, మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.